# క్రైమ్ కౌంటర్

ప్రజా సంక్షేమమే అంతిమ లక్ష్యం

తెలుగు దినపత్రిక

సంపుటి : 03 సంచిక : 95 ఆదివారం 04-01-2026 పేజీలు : 4 వెల : 4/-

Website:- https://www.crimecounter.in/



క్రైమ్ కౌంటర్ News

ప్రజా సంక్షేమమే అంతిమ లక్ష్యం

తెలంగాణ సూర్యాపేట జిల్లా తెలుగు దినపత్రికలో పనిచేయుటకు

రిపోర్టర్లు కావలెను

- జిల్లా బ్యూరోలు
- నియోజక వర్గ ఇన్చార్జీలు

Contact No: 98497 07349


## బస్తీ బాటలో పాల్గొన్న..ఉప్పల వెంకటేష్ బిఆర్ఎస్ పార్టీ...



ఆమనగల్ మున్సిపాలిటీ...బస్తీ బాటలో పాల్గొన్న..ఉప్పల వెంకటేష్ బిఆర్ఎస్ పార్టీ... రాష్ట్ర మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్,ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్

క్రైమ్ కౌంటర్ న్యూస్ ప్రతినిధి రంగారెడ్డి జిల్లా: - కల్వకుర్తి నియోజకవర్గంలోని అమంగల్ మున్సిపాలిటీ 12వ వార్డు, 13వ వార్డులో బిఆర్ఎస్ పార్టీ మున్సిపల్ నాయకులతో కలిసి బస్తీ బాటలో పాల్గొని, బస్తీ బాగుపడాలంటే కెసిఆర్ ప్రభుత్వం, బిఆర్ఎస్ పార్టీ గెలవాలని కాలనీలో తిరుగుతూ బస్తీ ప్రజలతో ఉప్పల వెంకటేష్ వారి సమస్యలను గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో బి పార్టీ మున్సిపల్ అధ్యక్షులు పత్యానాయక్, నాగిల్ల జగన్, గణేష్, ఎంగిలి రఘు, ఖలీల్,కిషోర్,రమేష్,సాయిలు, అంజి తదితలు పాల్గొన్నారు.

## 195 వ జయంతిని ఘనంగా నిర్వహించారు.



క్రైమ్ కౌంటర్ న్యూస్ జనవరి3

మిర్యాలగూడ టౌన్ ప్రకాష్ నగర్,గణేష్ నగర్ 8వ వార్డు నీరజ స్కూల్లో సావిత్రిబాయి పూలే 195 వ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రకాష్ నగర్,గణేష్ నగర్ 8వ వార్డు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆంగోతు చక్రీ నాయక్ పాల్గొని, వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పిస్తూ.నిమ్న వర్గాల అభ్యున్నతికోసం అలుపెరగని పోరాటం చేసి, మహిళా విద్యాభివృద్ధికి ఎనలేని కృషిచేసిన సామాజిక కార్యకర్త, రచయిత్రి సావిత్రిబాయి పూలే జయంతిసందర్భంగా వారికి ఇవే మా ఘన నివాళులు. ఈ కార్యక్రమంలో నీరాజా హై స్కూల్ ప్రిన్సిపల్ రాజు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు

## పి యం శ్రీ యం పి పి ఎస్ బొత్తలపాలెం లో సావిత్రిభాయి పూలే జయంతి వేడుకలు






క్రైమ్ కౌంటర్ న్యూస్ పాలకవీడు జనవరి 03

సూర్యాపేట జిల్లా, పాలకవీడు మండలం పీఎం శ్రీ ఎంపీపీ ఎస్ బొత్తలపాలెం పాఠశాలలో సావిత్రిభాయి పూలే 195 వ జయంతి వేడుకలు ప్రధానోపాధ్యాయులు ప్రగడ శేఖర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగాఉపాధ్యాయులు పులా సింగ్ మాట్లాడుతూ సావిత్రి భాయి పూలే 1831 , జనవరి 3 న మహారాష్ట్రలోని సతారా జిల్లా, నమ్ గావ్ అనే గ్రామంలో జన్మించింది. సావిత్రి భాయి భారతదేశంలో మొట్ట మొదటి మహిళా ఉపాధ్యాయురాలు , బాలికల విద్య అబివృద్ధి కొరకు, స్త్రీల బానిసత్వ విముక్తి కోసం కృషి చేసిన గొప్ప నాయకురాలు , గొప్ప రచయిత్రి, గొప్ప సంఘ సంస్కర్త. స్త్రీలకు సమానమైన హక్కులు రావాలని తపించిన గొప్ప మహిళా ఉపాధ్యాయురాలు. సాయిత్రి భాయి 1848 లో పూనేలో మొదటి బాలికల పాఠశాల స్థాపించారు ,1997 లో భారత ప్రభుత్వం ఆమె పేరు మీద తపాలా బిళ్ళ ను విడుదల చేసారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు శేఖర్,ఉపాధ్యాయులు వినిత,మాధవి, వార్డ్ మెంబర్ అంజి వేదమని, ఆయమ్మ లింగమ్మ, విద్యార్ధిని,విద్యార్థులు, తల్లిదండ్రులు తది తరులు పాల్గొన్నారు .

## ఎన్నికలకు సిద్ధంగా ఉండాలి




క్రైమ్ కౌంటర్ న్యూస్ జనవరి3.

ఎన్నికలకు సిద్ధంగా ఉండాలి మిర్యాలగూడ పట్టణ బిఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశములో పాల్గొని ప్రసంగించిన మాజీ ఎమ్మెల్యే తిప్పన విజయసింహ రెడ్డి, నియోజకవర్గ బిఆర్ఎస్ యువ నాయకులు నల్లమోతు సిద్ధార్థ ,పట్టణ ముఖ్యులు మరియు మాజీ కౌన్సిలర్లు మిర్యాలగూడ టౌన్ రెడ్డికాలనీ బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం నందు పట్టణ బిఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశము నిర్వహించడం జరిగింది. ఇట్టి సమావేశానికి మిర్యాలగూడ పట్టణ మాజీ కౌన్సిలర్లు, వార్డు ఇంచార్జ్ లు, బి ఆర్ ఎస్ .వార్డు అధ్యక్ష, కార్యదర్శులు పాల్గొన్నారు.. ఈ సందర్బంగా మాజీ ఎమ్మెల్యే తిప్పన విజయసింహ రెడ్డి , నియోజకవర్గ బిఆర్ఎస్ యువ నాయకులు నల్లమోతు సిద్ధార్థ హాజరై సమావేశాన్ని ఉద్దేశించి మాట్లాడారు..రానున్న మున్సిపల్ ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీ తరపున పోటీచేసే అభ్యర్థులు ఎన్నికలకు సిద్ధంగా ఉండాలని సూచించారు.. ఇందులో భాగంగా ఓటర్ లిస్టు డ్రాఫ్ట్ ను పరిశీలించుకోవాలని డోర్ నంబర్ల వారిగా ఓటర్ల పేర్లను చూసుకొని, మీ, మీ వార్డులకు సంబందించిన వారి పేర్లు ఉన్నాయో, లేదో అలాగే పక్క వార్డుకు చెందిన ఓట్లు ఏమైనా మీ వార్డులలో చేర్చబడ్డయో గమనించి వాటిపై ఈ నెల 5 వ తారిఖు వరకు అభ్యంతరాలను లిఖిత పూర్వకంగా దరఖాస్తు ఇవ్వాలని తెలిపారు. కార్యక్రమములో ఎడవెల్లి శ్రీనివాస రెడ్డి, అన్నబీమోజు నాగార్జున చారి, ఎండి.మగ్దుం పాషా, ఎండి.ఇలియాస్ ఖాన్, ఎండి.మాజీద్, పెద్ది శ్రీనివాస్ గౌడ్, పెండ్యాల పద్మ, కోదాటి రమ, ధూళిపాల కళావతి, షహనాజ్ బేగం, పలారపు సత్యనారాయణ, కుర్ర చైతన్య, పిన్నబోయిన శ్రీనివాస్ యాదవ్, బల్లెం అయోధ్య, సాదినేని శ్రీనివాసరావు, ఎం.డి.షోయబ్, కంచి సత్యనారాయణ, పస్యా శ్రీనివాసరెడ్డి, ఎర్రమళ్ళ దినేష్, సందేశి అంజన్ రాజు, గుడిసె దుర్గాప్రసాద్, సూర్య వెంకటేశ్వర్లు, బంటు నాగయ్య, కుందూరు శ్యాంసుందర్ రెడ్డి, కట్టెబోయిన శ్రీనివాస్ యాదవ్, ఎం.డి. గయాజ్, యూనుస్, ఐల వెంకన్న, ఆసిం, నేరెళ్ల శివ, తిరందాసు విష్ణు, చిరుమామిళ్ల వేణుగోపాలరావు, నూనె రవికుమార్, హమీద్, అశోక్ రెడ్డి, కిరణ్, చిట్టిపోలు వెంకటేశ్వర్లు, వడ్డేపల్లి శ్రీనివాస్, నల్లగంతుల నాగభూషణం, దోనేటి సైదులు, షేక్ మస్తాన్, యాదగిరి, లింగంపల్లి చిరంజీవి, అన్నపర్తి గంగాధర్, మన్నెం శ్రీనివాసరెడ్డి, మామిడాల ఉపేందర్, షేక్ ఫయాజ్, పెరుమాళ్ళ ధనమ్మ, చిత్రం ఉమా, స్వర్ణలత, జంజిరాల నాగరాజు, దైదా వెంకటేష్, గంగుల బిక్షం, ముబీన్, రియాజ్, డైమండ్ చిన్న, ఇస్మాయిల్, నందకిషోర్, నాగరాజు, రెడబోతు సంతోష్ రెడ్డి, జానకి రెడ్డి, రమావత్ బిమ్లా నాయక్, రమావాత్ చంటి నాయక్, ఐలేని రామకృష్ణ, నరేష్, మాలోతు శ్రీను నాయక్, దిరావత్ సీతారాములు, విజయేందర్ రెడ్డి, గంట శ్రావణ్ రెడ్డి, సిరసనగండ్ల ఈశ్వర చారి, రేపాల అనంతరెడ్డి, బూర సైదులు, పందిరి వేణు, వెంకట్, కొమ్మన పట్టాభిరామ్, జహంగీర్, ఖలీల్, కనకయ్య, కోల రామస్వామి, అశోక్ కోడిరెక్క, శ్రీధర్ రెడ్డి, బంటు దుర్గయ్య తదితరులు ఉన్నారు..

## సంక్రాంతి పండుగ వేళ ప్రయాణాలు సాఫీగా సాగేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలి




జిల్లా కలెక్టరేట్ తేజస్ నంద్ లాల్ పవార్

క్రైమ్ కౌంటర్ న్యూస్ సూర్యాపేట జనవరి 03

సంక్రాంతి పండుగ సందర్బంగా వాహనాల రద్దీ దృష్ట్యా ప్రయాణాలు సాఫీగా సాగేందుకు అధికారులు ముందస్తు ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ ఆదేశించారు. సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలోని వీడియో కాన్ఫి రెన్స్ హాల్లో సంక్రాంతి పండగ సందర్బంగా ట్రాఫిక్ నియంత్రణ, ప్రయాణాలు సాఫీగా సాగేందుకు ముందస్తు ఏర్పాట్లపై జిల్లా పోలీస్, రెవెన్యూ, ఆర్ అండ్ బి, రవాణా శాఖ,జాతీయ రహదారి అధికారులతో జిల్లా ఎస్పీ కే నరసింహతో కలిసి ఆయన వీడియో కాన్ఫి రెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సంక్రాంతి పండుగకు హైదరాబాదు నుండి స్వగృహాలకు వెళ్లేందుకు అధిక మొత్తం లో వాహనాలను ఉపయోగిస్తారు కాబట్టి జాతీయ రహదారి 65 పై టేకుమట్ల నుండి నల్లబండగూడెం వరకు యూ టర్న్ లను తాత్కాలికంగా మూసివేసి ప్రత్యామ్నాయ రోడ్లను ఏర్పాటు చేయాలని సూచించారు.సూర్యాపేట పట్టణంలో ఎస్వీ ఇంజనీరింగ్ కాలేజ్, అంజనీపురి కాలనీ, ఈనాడు కార్యాలయం, కోదాడ వై జంక్షన్, రామాపురం క్రాస్ రోడ్ ల వద్ద నిర్మిస్తున్న ఫ్లైఓవర్ ల వద్ద ట్రాఫిక్ ఆగకుండా ప్రత్యామ్నాయం రోడ్డు రెండు వాహనాలు సాఫీగా వెళ్లేలా వెడల్పు చేయాలని, ఖమ్మం కి వెళ్లే దగ్గర యూటర్న్ కాకుండా చక్కగా వెళ్లేలా రోడ్డు ఏర్పాటు చేయాలని జాతీయ రహదారీ అధికారులను ఆదేశించారు.టేకుమట్ల, గుంపుల,తిరుమలగిరి, మునగాల, ఆకుపాముల,కోమరబండ క్రాస్ రోడ్,రామాపురం క్రాస్ రోడ్ యూ టర్న్ లలో ఎలాంటి సంఘటనలు జరగకుండా బ్లింకింగ్ లైటింగ్,రేడియం స్టిక్కర్, సూచిక బోర్డులు ఏర్పాట్లు చేయాలని టేకుమట్ల నుండి రామాపురం క్రాస్ రోడ్ వద్దకు 24/7 అందుబాటులో ఉండేలా పెట్రోలింగ్ వెహికల్,అంబులెన్స్, ట్రోయింగ్ వెహికల్, క్రేన్, మెకానిక్ లు అందుబాటులో ఉంచుకోవాలని, భారీ వాహనాలు ట్రాఫిక్ ఉండే సమయంలో రహదారులపై వెళ్లకుండా ఉండేందుకు హోల్డింగ్ ఏరియాను గుర్తించాలని జాతీయ రహదారుల అధికారులకు ఆదేశించారు. పండగ రద్దీ సమయంలో పరిశ్రమలకు చెందిన భారీ ఓహనాలు రోడ్డుపైకి వెళ్లకుండా ప్రత్యామ్నాయ రోడ్లను చూసుకోనేలా పరిశ్రమ యజమానులకు సూచించాలని ఆదేశించారు.

2 లో

## సావిత్రిబాయి పూలే ఆశయాలు స్ఫూర్తిదాయకం



క్రైమ్ కౌంటర్ న్యూస్ చిలుకూరు జనవరి 3 చిలుకూరు మండల రిపోర్టర్

సూర్యాపేట జిల్లా కోదాడ నియోజకవర్గ చిలుకూరు మండల కేంద్రంలోని చిలుకూరు గ్రామంలో సావిత్రిబాయి పూలే జయంతి ఘనంగా నిర్వహించారు. సావిత్రిబాయి పూలే గొప్ప సాంఘిక సంస్కర్త, శిశు హత్యలు, అంటరానితనానికి వ్యతిరేకంగా పోరాడిన వీర వనిత అని సామాజిక కార్యకర్త విశ్రాంతి ఉపాధ్యాయుడు కస్తూరి రాములు అన్నారు. శనివారం చిలుకూరు బాపూజీ గ్రంథాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, విద్య కోసం సావిత్రిబాయి పూలే ఎన్నో అవమానాలు ఎదుర్కొన్నారని మహారాష్ట్రలోని ప్లేగు వ్యాధి సమయంలో ఒక పిల్లవాడికి చికిత్స చేస్తూ ఆమె మరణించారని తెలిపారు. ఆమె ఆశయాలను ఆదర్శంగా తీసుకోవాలని కస్తూరి రాములు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సుమారు 20 మంది ఉపాధ్యాయులు, గ్రామ సర్పంచి, ఉప సర్పంచ్, తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాలు ప్రజలకు అందించాలి



క్రైమ్ కౌంటర్ న్యూస్ చిలుకూరు జనవరి 3

చిలుకూరు మండల రిపోర్టర్ సూర్యాపేట జిల్లా కోదాడ నియోజకవర్గ చిలుకూరు మండల కేంద్రంలోని చిలుకూరు గ్రామంలో కొత్తగా ఎన్నికైన గ్రామ సర్పంచ్లు, వార్డు నెంబర్లు, మరియు మండల నాయకులు గ్రామ పెద్దలతో సమావేశం నిర్వహించడం జరిగింది. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు ను నూతనంగా ఎన్నికైన కొత్త సర్పంచులు అర్హులైన వారికి అందజేసేలా చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కీత వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి పిండాది హనుమంతరావు అన్నారు. అదేవిధంగా చిలుకూరు మండలంలో అత్యధికంగా కాంగ్రెస్ సర్పంచులు విజయం సాధించారు అన్నారు. ఈ కార్యక్రమంలో చిలుకూరు మండల నాయకులు,గ్రామ పెద్దలు,తదితరులు, పాల్గొనడం జరిగింది.

## కల్వకుర్తి మున్సిపాలిటీ ఓటర్ లిస్టులో భారీగా అవకతవకలు



క్రైమ్ కౌంటర్ న్యూస్ ప్రతినిధి కల్వకుర్తి: -

కల్వకుర్తి మున్సిపాలిటీలో జరగనున్న ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం నూతనంగా విడుదల చేసిన ఓటర్ లిస్ట్ ముసాయిదాలో భారీగా అవకతవకలు జరిగాయని పూర్తిగా తప్పుల తడకలా ఉందని స్థానిక బిజెపి నాయకులు ఆరోపించారు శనివారం నాడు కల్వకుర్తి బిజెపి పట్టణ అధ్యక్షులు గన్నోజు బాబిదేవ్ ఆధ్వర్యంలో ఆర్డీవో కార్యాలయంలో బిజెపి నాయకులు ఫిర్యాదు చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాబోయే మున్సిపల్ ఎలక్షన్ లను దృష్టిలో పెట్టుకొని విడుదల చేసిన ఓటర్ లిస్టు ముసాయిదాలో ఒక వార్డులో 10 వార్డులకు సంబంధించిన ఓట్లను బలవంతంగా కలిపారని కల్వకుర్తి పట్టణంలోని ప్రతి వార్డులో పట్టణానికి చెందిన అన్ని వార్డుల ఓటర్లను కొన్ని కలిపారని ఆరోపించారు అధికార పార్టీ నాయకులు దగ్గర ఉండి తమ నాయకులకు అనుకూలంగా ఓటర్ లిస్టులను తయారు చేశారని దీనికి కొంతమంది అధికారులు వంత పాడారని ఓటర్ లిస్టు ముసాయిదాను పూర్తిగా తొలగించి ఏ వార్డులోని ఓటర్లను అ వార్డులోనే ఉండేలా చూడాలని అలాగే కొందరు బిఎల్వోలు అధికార పార్టీకి అనుకూలంగా పనిచేస్తున్నారని అలాంటి వారిపై తగిన చర్యలు తీసుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ మొగిలి దుర్గాప్రసాద్, జిల్లా ఉపాధ్యక్షులు బోడ నరసింహ జిల్లా కార్యదర్శి గుర్రాల రాంభూపాల్ రెడ్డి,జిల్లా కౌన్సిల్ మెంబర్ బృంగి వివేకానంద,సీనియర్ నాయకులు నీరుకంటి రాఘవేంద్ర గౌడ్,పెద్దారి విజయ్,మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ గుశీడోజు గంగాధర్, మిరియాణం శ్రీకాంత్,నరేష్ గౌడ్, పట్టణ ఉపాధ్యక్షులు అభిలాష్ గౌడ్,పట్టణ కోశాధికారి లక్ష్మీనరసింహ,సాయి,వంశీ, తదితరులు పాల్గొన్నారు

## సంక్రాంతి పండుగ వేళ ప్రయాణాలు సాఫీగా సాగేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలి




జిల్లా కలెక్టరేట్ తేజస్ నంద్ లాల్ పవార్

క్రైమ్ కౌంటర్ న్యూస్ సూర్యాపేట జనవరి 03

సంక్రాంతి పండుగ సందర్భంగా వాహనాల రద్దీ దృష్ట్యా ప్రయాణాలు సాఫీగా సాగేందుకు అధికారులు ముందస్తు ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ ఆదేశించారు. సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలోని వీడియో కాన్ఫి రెన్స్ హాల్లో సంక్రాంతి పండగ సందర్భంగా ట్రాఫిక్ నియంత్రణ, ప్రయాణాలు సాఫీగా సాగేందుకు ముందస్తు ఏర్పాట్లపై జిల్లా పోలీస్, రెవెన్యూ, ఆర్ అండ్ బి, రవాణా శాఖ,జాతీయ రహదారి అధికారులతో జిల్లా ఎస్పీ కే నరసింహతో కలిసి ఆయన వీడియో కాన్ఫి రెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సంక్రాంతి పండుగకు హైదరాబాదు నుండి స్వగృహాలకు వెళ్లేందుకు అధిక మొత్తం లో వాహనాలను ఉపయోగిస్తారు కాబట్టి జాతీయ రహదారి 65 పై టేకుమట్ల నుండి నల్లబండగూడెం వరకు యూ టర్న్ లను తాత్కాలికంగా మూసివేసి ప్రత్యామ్నాయ రోడ్లను ఏర్పాటు చేయాలని సూచించారు.సూర్యాపేట పట్టణంలో ఎస్వీ ఇంజనీరింగ్ కాలేజ్, అంజనీపురి కాలనీ, ఈనాడు కార్యాలయం, కోదాడ వై జంక్షన్, రామాపురం క్రాస్ రోడ్ ల వద్ద నిర్మిస్తున్న ఫ్లైఓవర్ ల వద్ద ట్రాఫిక్ ఆగకుండా ప్రత్యామ్నాయం రోడ్డు రెండు వాహనాలు సాఫీగా వెళ్లేలా వెడల్పు చేయాలని, ఖమ్మం కి వెళ్లే దగ్గర యూటర్న్ కాకుండా చక్కగా వెళ్లేలా రోడ్డు ఏర్పాటు చేయాలని జాతీయ రహదారీ అధికారులను ఆదేశించారు.టేకుమట్ల, గుంపుల,తిరుమలగిరి, మునగాల, ఆకుపాముల,కోమరబండ క్రాస్ రోడ్,రామాపురం క్రాస్ రోడ్ యూ టర్న్ లలో ఎలాంటి సంఘటనలు జరగకుండా బ్లింకింగ్ లైటింగ్,రేడియం స్టిక్కర్, సూచిక బోర్డులు ఏర్పాట్లు చేయాలని టేకుమట్ల నుండి రామాపురం క్రాస్ రోడ్ వద్దకు 24/7 అందుబాటులో ఉండేలా పెట్రోలింగ్ వెహికల్,అంబులెన్స్, ట్రోయింగ్ వెహికల్, క్రేన్, మెకానిక్ లు అందుబాటులో ఉంచుకోవాలని, భారీ వాహనాలు ట్రాఫిక్ ఉండే సమయంలో రహదారులపై వెళ్లకుండా ఉండేందుకు హోల్డింగ్ ఏరియాను గుర్తించాలని జాతీయ రహదారుల అధికారులకు ఆదేశించారు. పండగ రద్దీ సమయంలో పరిశ్రమలకు చెందిన భారీ ఓహనాలు రోడ్డుపైకి వెళ్లకుండా ప్రత్యామ్నాయ రోడ్లను చూసుకోనేలా పరిశ్రమ యజమానులకు సూచించాలని ఆదేశించారు.

హోటల్స్, డాభాల వద్ద రోడ్లపై వాహనాలు నిల్వనీయకుండా హోటల్స్ డాభా యజమానులకు తెలియజేయాలని పోలీసు అధికారులకు సూచించారు.పండగ ముందు నాలుగు రోజులు తర్వాత నాలుగు రోజులు ట్రాఫిక్ ను క్రమబద్ధీకరించేందుకు రాయిని గూడెం వద్ద యూటర్న్ మూసివేయడంతో ఖమ్మం నుండి హైదరాబాదు వెళ్లే వాహనాలు చివ్వెంల నుండి గాని,ఐలాపురం నుండి గాని సూర్యాపేట పట్టణంలోకి వచ్చి హైదరాబాద్ వెళ్లాలని, అలాగే జనగాం, సిద్దిపేట వైపు వెళ్లే వాహనాలు కుడకుడ రోడ్డు నుండి ఐలాపురం మీదుగా బాలెంల వద్ద జనగాం రోడ్డులోకి ప్రవేశించాలని సూచించారు.సోమవారం సాయంత్రం లోపు జాతీయ రహదారులపై అన్ని భద్రతా నియమాలు పాటిస్తూ సూచిక బోర్డులు, రేడియం స్టిక్కర్, లింకింగ్ లైట్స్, లైటింగ్, ప్రత్యామ్నాయ రోడ్లు, రోడ్లకు మరమ్మత్తులు లాంటివి ఏర్పాట్లు చేయాలని మంగళవారం రోజు మండల స్థాయి, డివిజన్ స్థాయి అధికారులు పర్యవేక్షించి ఆడిటింగ్ చేయడం జరుగుతుందని అన్నారు.

సూర్యాపేట జనరల్ ఆస్పత్రి, కోదాడ 100 పడకల ఆసుపత్రి నందు 24 గంటల పాటు వైద్యులు అందుబాటులో ఉండేలా ట్రామా కేర్ సెంటర్ నందు సేవలు అందించాలని, మునగాలలో కుండా వైద్యులు అందుబాటులో ఉండేలా చూడాలని ఆదేశించారు. ట్రాఫిక్ రద్దీ ఉంటునందున పశువులను రోడ్లపైకి రాకుండా ప్రజల అప్రమత్తంగా ఉండాలని ఈ సందర్భంగా కలెక్టర్ కోరారు. సంక్రాంతి పండుగ సందర్భంగా సూర్యాపేట జిల్లాలో ప్రయాణికుల కొరకు రెవెన్యూ,పోలీస్,జాతీయ రహదారులు, ఆర్ అండ్ బి,రవాణా శాఖ అధికారులతో 24 గంటలు అందుబాటులో ఉండేలా కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరుగుతుందని తద్వారా ప్రయాణికులకు ఎలాంటి సమస్య లేకుండా సాఫీగా ప్రయాణం చేసేలా చూడొచ్చని తెలిపారు. జిల్లా ఎస్పీ కే నరసింహ మాట్లాడుతూ సంక్రాంతి పండుగ సందర్భంగా జాతీయ రహదారిలపై ట్రాఫిక్ అధికంగా ఉంటుంది కాబట్టి గుంటూరు వెళ్లే వాహనాలు నార్కెట్ పల్లి నుండి నల్గొండ, మిర్యాలగూడ మీదుగా వెళ్లాలని, రాజమండ్రి కి వెళ్లే వాహనాలు నకిరికల్లు, అర్వపల్లి మీదుగా ఖమ్మం రహదారిలోకి అలాగే రాయనిగూడెం వద్ద ఖమ్మం బైపాస్ లోకి వెళ్లాలని సూచించారు. ముఖ్యమైన జంక్షన్ ల వద్ద 24 గంటల పాటు పోలీస్ సిబ్బంది అందుబాటులో ఉంటూ ట్రాఫిక్ నియంత్రించడం జరుగుతుందని, ఖమ్మం బైపాస్ రోడ్డు వెళ్లే దగ్గర విజయవాడ వాహనాలు యూ టర్న్ కాకుండా తాత్కాలికంగా చక్కగా రహదారి ఏర్పాటు చేస్తే ట్రాఫిక్ కంట్రోల్ చేయడం జరుగుతుందని జాతీయ రహదారులపై లైటింగ్ ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ కు ఆర్డీఓ వేణు మాధవ్, డీఎస్పీ ప్రసన్నకుమార్, ఆర్ అండ్ బి ఈ ఈ సీతారామయ్య, ఆర్టీవో జయప్రకాశ్ రెడ్డి, జాతీయ రహదారి అధికారి శ్రవణ్, అధికారులు సిబ్బంది తదితరులు హాజరైనారు.

## వారికి రైతు భరోసా కట్..!

తెలంగాణ ప్రభుత్వం సంక్రాంతి లోపే అర్హులైన రైతుల ఖాతాల్లో 'రైతు భరోసా' నిధులను జమ చేయనుంది. సాగులో ఉన్న భూములకు మాత్రమే పెట్టుబడి సాయం అందేలా శాటిలైట్ మ్యాపింగ్ సాంకేతికతతో కొత్త నిబంధనలు అమలు చేస్తున్నారు. దీని ద్వారా అనర్హులను తొలగించి, ప్రజాధనాన్ని వృథా కాకుండా కాపాడాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. తెలంగాణలోని అన్నదాతలకు ప్రభుత్వం తీపి కబురు అందించింది. సంక్రాంతి పండుగ లోపే రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అర్హులైన రైతుల ఖాతాల్లో ' రైతు భరోసా ' నిధులను జమ చేసేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. ఈ మేరకు వ్యవసాయ, ఆర్థిక శాఖలు తమ కసరత్తును ముమ్మరం చేశాయి. ఈసారి గతానికి భిన్నంగా.. కేవలం వాస్తవంగా సాగులో ఉన్న భూములకే పెట్టుబడి సాయం అందేలా ప్రభుత్వం సరికొత్త నిబంధనలను అమలు చేస్తోంది. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ప్రవేశపెట్టిన రైతు బంధు పథకంలో అనేక లోపాలు ఉన్నట్లు ప్రస్తుత ప్రభుత్వం గుర్తించింది. సాగుకు పనికిరాని కొండలు, గుట్టలు, రియల్ ఎస్టేట్ వెంచర్లు, కమర్షియల్ ప్లాట్లకు కూడా గతంలో పంట పెట్టుబడి సాయం అందేవి. ఈ వృథాకు అడ్డుకట్ట వేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం 'సింథటిక్ ఎపర్చర్ రాడార్' శాటిలైట్ మ్యాపింగ్ సాంకేతికతను వాడుతోంది. వ్యవసాయ విశ్వవిద్యాలయ పరిధిలో ప్రయోగాత్మకంగా చేపట్టిన ఈ శాటిలైట్ సర్వే సత్ఫలితాలను ఇవ్వడంతో, ఇప్పుడు రాష్ట్రవ్యాప్తంగా దీని ఆధారంగానే అనర్హులను తొలగిస్తున్నారు. క్షేత్రస్థాయిలో ఏఈవోలు ఈ నివేదికల ఆధారంగా నిజమైన రైతులను గుర్తిస్తున్నారు. ప్రస్తుత అంచనాల ప్రకారం రాష్ట్రంలో సుమారు 65 లక్షల మంది రైతులు ఈ పథకానికి అర్హులుగా తేలే అవకాశం ఉంది. ఎకరానికి రూ. 6 వేల చొప్పున పెట్టుబడి సాయాన్ని ప్రభుత్వం పంపిణీ చేయనుంది. ఈ యాసంగి సీజన్లో సుమారు కోటిన్నర ఎకరాలకు ఈ పథకం వర్తించనుండగా.. దీనికోసం సుమారు రూ. 9, వేల కోట్లు అవసరమవుతాయని ఆర్థిక శాఖ అంచనా వేసింది. గత వానకాలం సీజన్లో 69.40 లక్షల మంది రైతులకు రూ. 8,744 కోట్లు పంపిణీ చేసిన ప్రభుత్వం.. ఈసారి నిబంధనల కఠినత వల్ల లబ్ధిదారుల సంఖ్యలో స్వల్ప మార్పులు ఉండవచ్చని భావిస్తోంది. ఇటీవల ముగిసిన సర్పంచ్ ఎన్నికల్లో ఘనవిజయం సాధించిన ఉత్సాహంలో ఉన్న ప్రభుత్వం.. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో రైతులను ప్రసన్నం చేసుకోవాలని భావిస్తోంది.

## ఈ సర్కార్ బడి పిల్లలు నిజంగా లక్కీ..!



జనగాం జిల్లాకు చెందిన నర్మదా అనే ప్రభుత్వ ఉపాధ్యాయురాలు పిల్లలకు అర్థమయ్యేలా పాఠాలు చెబుతూ సోషల్ మీడియాలో వైరల్ అయ్యారు. పదాల ఉచ్చారణను సులభంగా నేర్పిస్తూ.. విద్యార్థుల్లో నేర్చుకోవాలనే తపనను పెంచుతున్నారు. ఆమె అంకితభావం ప్రభుత్వ విద్యావ్యవస్థపై ప్రజల్లో నమ్మకాన్ని పెంచుతోంది. నాణ్యత లేని విద్య అనే అపవాదు సమాజంలో బలంగా నాటుకుపోయింది. ప్రభుత్వ టీచర్లు కేవలం జీతాల కోసమే పని చేస్తారనే విమర్శలు తరచూ వినిపిస్తుంటాయి. కానీ కొందరు ఉపధ్యాయులు తన వృత్తిని దైవంగా భావిస్తూ పిల్లల భవిష్యత్తును తీర్చిదిద్దుతున్నారు. జనగాం జిల్లాకు చెందిన నర్మదా అనే ప్రభుత్వ టీచర్ చిన్న పిల్లలకు అర్థమయ్యేలా పాఠాలు చెబుతూ సోషల్ మీడియాలో వైరల్‌గా మారారు. పిల్లలకు చదువు అబ్బాలంటే పుస్తకాలు ఉంటే సరిపోదు, ఆ పుస్తకంలోని సారాంశాన్ని వారి గుండెల్లోకి చేరవేసే గురువు ఉండాలి. తాజాగా వైరల్ అవుతున్న వీడియోలో.. సదరు ఉపాధ్యాయురాలు విద్యార్థులకు పదాలను ఎలా పలకాలి, అక్షరాలను ఎలా గుర్తించాలి అనే విషయాన్ని చాలా ఓపికగా వివరిస్తున్నారు. ప్రతి చిన్న పదాన్ని విడమరిచి చెబుతూ.. పిల్లల స్థాయికి దిగి వచ్చి ఆమె పాఠాలు చెబుతున్న తీరు నెటిజన్లను ఫిదా చేస్తోంది. సాధారణంగా గ్రామీణ ప్రాంత విద్యార్థులు భాషా పరంగా కొన్ని ఇబ్బందులు ఎదుర్కొంటుంటారు. దీనిని గమనించిన ఆమె, శబ్ద శాస్త్రం పద్ధతిలో పదాల ఉచ్చారణను అత్యంత సులభంగా నేర్పిస్తున్నారు. ఎంత కష్టమైన పదాన్నైనా ఆమె విడమరిచి చెబుతుంటే.. విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా, పోటీ పడి మరి సమాధానాలు చెబుతున్నారు. ఆమె బోధనకు సంబంధించిన వీడియో క్లిప్ వాట్సాప్, ఫేస్‌బుక్, ఇన్‌స్టా వేదికగా విపరీతంగా షేర్ అవుతోంది. 'సర్కార్ బడిలో ఇలాంటి టీచర్ దొరకడం ఆ పిల్లల అదృష్టం' అని కొందరు, "అంకితభావం ఉన్న టీచర్లు ఉంటే ప్రభుత్వ పాఠశాలలే కార్పొరేట్ సంస్థలను తలదన్నుతాయి' అని మరికొందరు ప్రశంసలతో ముంచెత్తుతున్నారు. టీచర్ అంటే కేవలం సిలబస్ పూర్తి చేసే వ్యక్తి కాదు.. పిల్లల్లో నేర్చుకోవాలనే తపనను పెంచే వ్యక్తి అని ఆమె నిరూపిస్తున్నారు. జీతాల కోసమే కాకుండా, సమాజానికి మంచి పౌరులను అందించాలనే లక్ష్యంతో పనిచేసే ఇలాంటి ఉపాధ్యాయులు ప్రతి బడిలోనూ ఉండాలని అందరూ కోరుకుంటున్నారు. ఇలాంటి అంకితభావం కలిగిన గురువులు ఉన్నంత కాలం ప్రభుత్వ విద్యావ్యవస్థపై ప్రజల్లో నమ్మకం పెరుగుతూనే ఉంటుందని అంటున్నారు.

## ఆటోల్లోనూ 'మహాలక్ష్మి' ఉచిత ప్రయాణం..



మహాలక్ష్మి పథకంతో ఆటో డ్రైవర్ల బతుకులు బలి అవుతున్నాయని ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న ఆవేదన వ్యక్తం చేశారు. మహిళలకు బస్సుల్లోనే కాకుండా ఆటోల్లోనూ ఉచిత ప్రయాణం కల్పించి, ఛార్జీలను నేరుగా డ్రైవర్ల ఖాతాల్లో జమ చేయాలని డిమాండ్ చేశారు. ప్రైవేట్ యాప్‌లకు ప్రత్యామ్నాయంగా ప్రభుత్వ యాప్ తీసుకురావాలని, పెండింగ్ చలాన్లు మాఫీ చేయాలని కోరారు. తెలంగాణ శాసనమండలిలో చర్చ సందర్భంగా ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న ఆటో డ్రైవర్ల పక్షాన గళం విప్పారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న 'మహాలక్ష్మి' ఉచిత బస్సు పథకం వల్ల మహిళా ప్రయాణికులందరూ ఆర్టీసీ వైపు మళ్లారని, దీనివల్ల లక్షలాది మంది ఆటో డ్రైవర్ల ఉపాధి తీవ్రంగా దెబ్బతింటోందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఆటో కార్మికులను ఆదుకునేందుకు వినూత్నమైన ప్రతిపాదనలను ప్రభుత్వం ముందుంచారు. ఆర్టీసీ బస్సులు కేవలం ప్రధాన రహదారులకే పరిమితం అవుతాయని.. కానీ ఆటోలు రాష్ట్రంలోని ప్రతి గల్లీకి వెళ్తాయని మల్లన్న గుర్తు చేశారు. 'మహాలక్ష్ములను (మహిళలను) వారి ఇంటి గడప నుంచే గమ్యస్థానాలకు చేర్చే అవకాశం ఆటోలకే ఉంది. కాబట్టి, బస్సుల్లో మాదిరిగానే ఆటోల్లో కూడా మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించాలి. దీనికి అయ్యే ఛార్జీలను ప్రభుత్వం నేరుగా ఆటో డ్రైవర్ల ఖాతాల్లో జమ చేయాలి' అని ఆయన డిమాండ్ చేశారు. దీనివల్ల మహిళలకు ప్రయాణం మరింత సులభతరం కావడమే కాకుండా.. ఆటో డ్రైవర్ల కుటుంబాలు రోడ్డున పడకుండా ఉంటాయని పేర్కొన్నారు.ప్రస్తుతం మార్కెట్‌లో ఉన్న ఓలా, ఉబర్, ర్యాపిడో వంటి ప్రైవేట్ సంస్థలు ఆటో డ్రైవర్ల నుంచి భారీగా కమీషన్లు వసూలు చేస్తూ వారి శ్రమను దోచుకుంటున్నాయని మల్లన్న విమర్శించారు. దీనికి ప్రత్యామ్నాయంగా ప్రభుత్వమే స్వయంగా ఒక మొబైల్ యాప్‌ను రూపొందించాలని సూచించారు. ప్రభుత్వం నిర్వహించే యాప్ వల్ల డ్రైవర్లకు కమీషన్ల భారం తగ్గుతుందని ప్రయాణికులకు సురక్షితమైన సేవలు అందుతాయని వివరించారు. ఆటో, క్యాబ్ డ్రైవర్లు ఎదుర్కొంటున్న ఇతర సమస్యలను కూడా ఆయన సభ దృష్టికి తెచ్చారు.ట్రాఫిక్ నిబంధనల పేరుతో డ్రైవర్లపై భారీగా చలాన్లు విధిస్తున్నారని, వారు రోజంతా కష్టపడి సంపాదించిన డబ్బు చలాన్లకే సరిపోతోందని తెలిపారు. ఈ పెండింగ్ చలాన్లను ఒకసారి మాఫీ చేసి వారిని ఆదుకోవాలని కోరారు. కొన్ని సందర్భాల్లో పోలీసుల నుంచి దాడులు, వేధింపులు ఎదురవుతున్నాయని, దీనిపై పునఃసమీక్ష జరపాలని డిమాండ్ చేశారు. క్యాబ్ డ్రైవర్లపై ఉన్న కఠినమైన ట్రాఫిక్ ఆంక్షలను సరళీకృతం చేయాలని, తద్వారా వారు ప్రశాంతంగా వృత్తిని కొనసాగించేలా చూడాలని ప్రభుత్వాన్ని కోరారు. మండలిలో మల్లన్న చేసిన ఈ ప్రతిపాదనలు ఇప్పుడు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఆటో కార్మికుల్లో చర్చనీయాంశంగా మారాయి. మరి దీనిపై ప్రభుత్వం ఏ విధంగా స్పందిస్తుందో చూడాలి మరి.

## 'పిల్లలకు విషం పెట్టి చంపేయ్..



సంగారెడ్డి జిల్లా సిర్గాపూర్ ఎస్సీ గురుకుల పాఠశాలలో వార్డెన్ కిషన్ నాయక్ విద్యార్థులను విషం పెట్టి చంపేయాలని వంట మనిషికి ఆదేశించిన ఘటన రాష్ట్రవ్యాప్తంగా కలకలం రేపింది. విద్యుత్ సరఫరా లేక, వార్డెన్ వేధింపులతో విసిగిపోయిన విద్యార్థులు నిరసన తెలపడంతో ఈ దారుణానికి ఒడిగట్టాడు. ఈ ఘటనపై స్పందించిన జిల్లా కలెక్టర్ వార్డెన్‌ను సస్పెండ్ చేశారు. విద్యార్థులకు క్రమశిక్షణ నేర్పి, కన్నబిడ్డల్లా చూసుకోవాల్సిన ఒక వార్డెన్ తన అసమర్థతను ప్రశ్నించినందుకు ఏకంగా విద్యార్థులనే అంతమొందించాలని ఆదేశించడం రాష్ట్రవ్యాప్తంగా కలకలం రేపుతోంది. సంగారెడ్డి జిల్లా సిర్గాపూర్ ఎస్సీ గురుకుల పాఠశాలలో చోటుచేసుకున్న ఈ అమానవీయ ఘటన ప్రభుత్వ విద్యాసంస్థల్లోని కొందరు అధికారుల బాధ్యతారాహిత్యానికి పరాకాష్టగా నిలిచింది. సిర్గాపూర్ ఎస్సీ గురుకుల పాఠశాలలో గత పది రోజులుగా విద్యుత్ సరఫరా లేక విద్యార్థులు అంధకారంలో మగ్గుతున్నారు. దీనికి తోడు వార్డెన్ కిషన్ నాయక్ నిత్యం మద్యం సేవించి పాఠశాలకు రావడం, విద్యార్థులను నోటికొచ్చినట్లు బూతులు తిట్టడం పరిపాటిగా మారింది. వార్డెన్ వేధింపులు భరించలేక కనీస సౌకర్యాలు లేక విసిగిపోయిన విద్యార్థులు ఇటీవల రహదారిపై బైఠాయించి నిరసన తెలిపారు. తమ సమస్యలను పరిష్కరించాలని, వార్డెన్‌పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. తమపై అధికారులకు ఫిర్యాదు చేస్తారా? అన్న కోపంతో వార్డెన్ కిషన్ నాయక్ విచక్షణ కోల్పోయాడు. మద్యం మత్తులో ఉన్న ఆయన వంట మనిషికి ఫోన్ చేసి అత్యంత క్రూరంగా మాట్లాడారు. 'నా మీదనే ఫిర్యాదు చేస్తారా? వంటలో విషం కలిపి అందరినీ చంపేయ్.. పీడ పోతుంది' అంటూ బూతులు తిడుతూ ఆదేశించిన ఆడియో బయటకు వచ్చింది. ఈ ఆడియో సోషల్ మీడియాలో వైరల్ అవ్వడంతో ఒక్కసారిగా కలకలం రేగింది. ఒక బాధ్యతాయుతమైన పదవిలో ఉండి.. ప్రాణాలు కాపాడాల్సిన వ్యక్తే ఇలా 'విషం పెట్టమని' చెప్పడం చూసి తల్లిదండ్రులు భయాందోళనలకు గురయ్యారు. ఈ దారుణమైన ఘటనపై నెటిజన్లు, ప్రజాసంఘాలు తీవ్రంగా మండిపడ్డాయి. విషయం తెలుసుకున్న సంగారెడ్డి జిల్లా కలెక్టర్ తక్షణమే స్పందించారు. ప్రాథమిక విచారణ అనంతరం వార్డెన్ కిషన్ నాయక్ ప్రవర్తన అత్యంత దారుణంగా ఉందని నిర్ధారిస్తూ అతన్ని సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ప్రభుత్వ విధుల్లో నిర్లక్ష్యం వహిస్తూ విద్యార్థుల ప్రాణాలతో చెలగాటమాడే వారిని సహించేది లేదని హెచ్చరించారు. ఈ ఘటనపై సోషల్ మీడియాలో భారీ ఎత్తున చర్చ జరుగుతోంది. కేవలం సస్పెన్షన్ మాత్రమే సరిపోదని.. హత్యాయత్నం కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని నెటిజన్లు డిమాండ్ చేస్తున్నారు. పేద విద్యార్థులు చదువుకునే గురుకులాల్లో ఇలాంటి వ్యక్తులు ఉండటం విద్యావ్యవస్థకే సిగ్గుచేటని మండిపడుతున్నారు.ప్రభుత్వ గురుకులాల్లో విద్యార్థుల భద్రతపై ఈ ఘటన అనేక ప్రశ్నలను లేవనెత్తింది. బాధ్యత గల ఉద్యోగంలో ఉండి మద్యం మత్తులో అరాచకంగా ప్రవర్తించే కిషన్ నాయక్ లాంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవడం ద్వారానే భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడవచ్చని మేధావులు అభిప్రాయపడుతున్నారు.

## మంత్రి కోమటిరెడ్డి కీలక ప్రకటన



సంక్రాంతికి హైదరాబాద్-విజయవాడ హైవేపై టోల్ రద్దు చేయాలని తెలంగాణ ప్రభుత్వం కేంద్రానికి లేఖ రాయడంపై చర్చ జరుగుతోంది. అయితే, మేడారం జాతరకు వచ్చే భక్తుల సౌకర్యార్థం కూడా టోల్ మినహాయింపుపై ప్రభుత్వం పరిశీలిస్తోందని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తెలిపారు. ఇది కేవలం ఒక వర్గానికి కాదని, అందరి సౌకర్యార్థమేనని ఆయన స్పష్టం చేశారు. సంక్రాంతి పండుగ సందర్భంగా హైదరాబాద్ - విజయవాడ హైవేపై టోల్ ఫీజు రద్దు చేయాలని తెలంగాణ ప్రభుత్వం కేంద్రానికి లేఖ రాయడం రాష్ట్రంలో కొత్త చర్చకు దారితీసింది. ఆంధ్రప్రదేశ్ వైపు వెళ్లే వాహనదారులకు మాత్రమే ఈ వెసులుబాటు కోరడంపై సోషల్ మీడియాలో తెలంగాణ వాదుల నుంచి విమర్శలు వ్యక్తమయ్యాయి. ఈ నేపథ్యంలో రాష్ట్ర రోడ్డు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి శనివారం మీడియాతో మాట్లాడుతూ కీలక ప్రకటన చేశారు. తెలంగాణ కుంభమేళాగా పిలుచుకునే మేడారం సమ్మక్క-సారలమ్మ మహాజాతర 2026 జనవరి 28 నుంచి 31 వరకు జరగనుంది. ఈ జాతరకు వచ్చే లక్షలాది మంది భక్తులకు ఊరటనిచ్చేలా టోల్ ఫీజు మినహాయింపును ప్రభుత్వం పరిశీలిస్తోందని మంత్రి వెల్లడించారు. 'సంక్రాంతికి ఏపీ వైపు వెళ్లే వారికే కాదు, మన తెలంగాణ గడ్డపై జరిగే అతిపెద్ద జాతర మేడారానికి వెళ్లే భక్తుల కోసం కూడా టోల్ ఫీజు మినహాయింపుపై కసరత్తు చేస్తున్నాం' అని ఆయన స్పష్టం చేశారు. కేవలం ఒక ప్రాంతానికే కాకుండా రాష్ట్రంలోని ప్రయాణికులందరి సౌకర్యాన్ని ప్రభుత్వం దృష్టిలో ఉంచుకుందని ఆయన వివరించారు. హైదరాబాద్ - విజయవాడ జాతీయ రహదారిపై ఉన్న టోల్ ప్లాజాలన్నీ కేంద్ర ప్రభుత్వ ఆధీనంలోని ఎన్‌హెచ్ఏఐ పరిధిలోకి వస్తాయని మంత్రి గుర్తు చేశారు. అందుకే పండుగ రద్దీని దృష్టిలో ఉంచుకుని కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీకి లేఖ రాశామని, ఇందులో ఎలాంటి రాజకీయ వివక్ష లేదని ఆయన పేర్కొన్నారు. కేవలం కొన్ని వర్గాల ప్రజలను ఉద్దేశించే ఈ నిర్ణయం తీసుకున్నామన్న సోషల్ మీడియా ప్రచారాలను తాము పట్టించుకోమని, తమ లక్ష్యం ప్రయాణికుల ఇబ్బందులను తగ్గించడమేనని తేల్చి చెప్పారు.ఈ ఏడాది జనవరి 28 నుంచి ప్రారంభం కానున్న మేడారం జాతర కోసం రాష్ట్ర ప్రభుత్వం భారీ స్థాయిలో నిధులు కేటాయించి, ఏర్పాట్లు చేస్తోంది. భక్తులకు తాగునీరు, రవాణా, పారిశుధ్యం, భద్రత విషయంలో ఎక్కడా లోటు లేకుండా చూడాలని ముఖ్యమంత్రి ఇప్పటికే ఆదేశించారని కోమటిరెడ్డి తెలిపారు. ఈ నేపథ్యంలో టోల్ ఫీజు మినహాయింపు కూడా అమలైతే.. ప్రైవేటు వాహనాల్లో వచ్చే లక్షలాది మంది భక్తులకు ఆర్థికంగా పెద్ద ఊరట లభిస్తుందని విశ్లేషకులు భావిస్తున్నారు.



# బీసీసీఐ ఏం చెప్పిందంటే..!



ఐపీఎల్ 2026లో బంగ్లాదేశ్ ఆటగాళ్ల భాగస్వామ్యంపై బీసీసీఐ స్పష్టతనిచ్చింది. ముస్తఫిజూర్ రెహ్మాన్ ఆడతారా లేదా అన్నది ప్రభుత్వ ఆదేశాలపై ఆధారపడి ఉంటుందని తెలిపింది. విదేశీ ఆటగాళ్లకు ప్రభుత్వ అనుమతి తప్పనిసరి అని, బంగ్లాదేశ్ ఆటగాళ్ల విషయంలో ఎలాంటి ఆదేశాలు రాలేదని బీసీసీఐ వర్గాలు వెల్లడించాయి. ప్రభుత్వ నిర్ణయం కోసమే ఎదురుచూస్తున్నామని పేర్కొన్నాయి. ఐపీఎల్ మినీ వేలంలో కోల్‌కతా నైట్ రైడర్స్ ఫ్రాంచైజీ ముస్తాఫిజుర్‌ని రూ. 9.20 కోట్లకు కొనుగోలు చేసింది. ఐపీఎల్ 2026లో బంగ్లాదేశ్ ఆటగాళ్ల పాల్గొనడంపై నెలకొన్న వివాదంపై బీసీసీఐ తొలిసారి స్పందించింది. ముఖ్యంగా బంగ్లాదేశ్ ఫాస్ట్ బౌలర్ ముస్తఫిజూర్ రెహ్మాన్ ఐపీఎల్‌లో ఆడతారా? లేదా? అన్న ప్రశ్న ఇప్పుడు క్రికెట్ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. ఈ అంశంపై బీసీసీఐ స్పష్టంగా స్పందించకుండా, ప్రభుత్వ ఆదేశాల కోసం వేచి చూస్తున్నట్లు వెల్లడించింది. బీసీసీఐ వర్గాలు మాట్లాడుతూ ఐపీఎల్‌లో విదేశీ ఆటగాళ్లందరికీ వారు ఏ దేశానికి చెందిన వారైనా ప్రభుత్వ అనుమతి తప్పనిసరి అని పేర్కొన్నాయి. బంగ్లాదేశ్ ఆటగాళ్ల విషయంలో ఇప్పటివరకు కేంద్ర ప్రభుత్వం నుంచి ఎలాంటి ఆదేశాలు తమకు అందలేదని స్పష్టం చేశాయి. అందువల్ల ప్రస్తుతం ఈ అంశంపై తాము వ్యాఖ్యానించలేమని బీసీసీఐ వర్గాలు తెలిపాయి. గత నెల జరిగిన ఐపీఎల్ మినీ వేలంలో కోల్‌కతా నైట్‌రైడర్స్ (కేకేఆర్) ముస్తఫిజూర్ రెహ్మాన్‌ను రూ.9.20 కోట్లకు కొనుగోలు చేయడం తీవ్ర చర్చకు దారితీసింది. దీంతో అతడు ఐపీఎల్ చరిత్రలోనే అత్యధిక ధర పలికిన బంగ్లాదేశ్ ఆటగాడిగా నిలిచాడు. అయితే, బంగ్లాదేశ్‌లో మైనారిటీలపై జరుగుతున్న హింసాత్మక ఘటనల నేపథ్యంలో, ముస్తఫిజూర్ ఐపీఎల్ 2026లో ఆడడంపై అభ్యంతరాలు వ్యక్తమయ్యాయి. ఈ విషయంపై ఒక సీనియర్ బీసీసీఐ అధికారి మాట్లాడుతూ "బంగ్లాదేశ్ ఆటగాళ్లయినా, ఇతర విదేశీ ఆటగాళ్లయినా ప్రభుత్వ అనుమతి తప్పనిసరి. మొత్తం ఏడుగురు బంగ్లాదేశ్ ఆటగాళ్లు వేలం పూల్‌లో ఉన్నారు, అందులో ఒకరిని మాత్రమే ఫ్రాంచైజీ ఎంపిక చేసింది. బీసీసీఐ ప్రభుత్వ నిర్ణయాల ప్రకారమే ముందుకు వెళ్తుంది. ప్రస్తుతం ఆదేశాల కోసం ఎదురు చూస్తున్నాం" అని తెలిపారు. ఇదే విషయంపై ఐఏఎన్ఎస్‌కు బీసీసీఐ వర్గాలు స్పందిస్తూ "ఈ అంశం పూర్తిగా ప్రభుత్వ పరిధిలో ఉంది. బంగ్లాదేశ్ ఆటగాళ్లను ఐపీఎల్‌లో ఆడనీయొద్దని ఇప్పటివరకు ఎలాంటి సూచనలు రాలేదు. కాబట్టి ప్రస్తుతం ఎక్కువగా మాట్లాడలేం" అని పేర్కొన్నాయి. ముస్తఫిజూర్ రహ్మాన్ ఇప్పటివరకు ఐపీఎల్‌లో 60 మ్యాచ్‌లు ఆడి, 8.13 ఎకానమీతో 65 వికెట్లు తీశాడు. 2016లో సన్‌రైజర్స్ హైదరాబాద్ తరఫున ఐపీఎల్ అరంగేట్రం చేసిన అతడు, ఆ తర్వాత ముంబై ఇండియన్స్, రాజస్థాన్ రాయల్స్, ఢిల్లీ క్యాపిటల్స్, చెన్నై సూపర్ కింగ్స్ జట్లకు ప్రాతినిధ్యం వహించాడు. గత సీజన్‌లో గాయం కారణంగా జేక్ ఫ్రేజర్-మెక్‌గర్క్ స్థానంలో ఢిల్లీ క్యాపిటల్స్‌కు రీప్లేస్‌మెంట్‌గా కూడా ఆడాడు.

# దేవదత్ పడిక్కల్ సెంచరీల వర్షం..



విజయ్ హజారే ట్రోఫీలో దేవదత్ పడిక్కల్ అద్భుత ప్రదర్శన కొనసాగుతోంది. త్రిపురపై సెంచరీతో ఐదు ఇన్నింగ్స్‌ల్లో నాలుగో శతకం సాధించి, సెలెక్టర్ల దృష్టిని ఆకర్షించాడు. కష్టాల్లో జట్టును ఆదుకుంటూ 136 పరుగుల భాగస్వామ్యంతో కర్ణాటకను భారీ స్కోరు వైపు నడిపించాడు. 500కి పైగా పరుగులు, 100కి మించిన సగటుతో టోర్నీలో టాప్ రన్ స్కోరర్‌గా దూసుకుపోతున్నాడు. త్రిపురపై 108 పరుగులు చేయడంతో కర్ణాటక జట్టు 50 ఓవర్లలో 332/7 చేసింది. విజయ్ హజారే ట్రోఫీ 2025ఉ26లో కర్ణాటక ఓపెనర్ దేవదత్ పడిక్కల్ అద్భుత ఫామ్‌తో దూసుకుపోతున్నాడు. శనివారం జరిగిన గ్రూప్ ఏ మ్యాచ్‌లో త్రిపురపై సెంచరీ సాధించిన పడిక్కల్, కేవలం ఐదు ఇన్నింగ్స్‌ల్లోనే నాలుగో శతకాన్ని నమోదు చేసి సెలెక్టర్ల దృష్టిని మరోసారి ఆకర్షించాడు. అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోదీ స్టేడియంలో జరిగిన ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచిన త్రిపుర బౌలింగ్ ఎంచుకుంది. అయితే కర్ణాటక ఆరంభంలోనే భారీ షాక్ తగిలింది. మయాంక్ అగర్వాల్, కరుణ్ నాయర్ ఇద్దరూ తొలి మూడు ఓవర్లలోనే ఔటై, స్కోరు 6/2కి పడిపోయింది. అలాంటి క్లిష్ట పరిస్థితిలో పడిక్కల్ మరోసారి జట్టుకు అండగా నిలిచాడు. నిలకడగా ఆడుతూ ఇన్నింగ్స్‌ను చక్కబెట్టిన అతడు, కీలక 136 పరుగుల భాగస్వామ్యం ద్వారా కర్ణాటకను మళ్లీ మ్యాచ్‌లోకి తీసుకొచ్చాడు. ఆ తర్వాత కేఎల్ రాహుల్‌తో కలిసి మరో 65 పరుగుల విలువైన స్టాండ్ జోడించాడు. రాహుల్ 35 పరుగులు చేయగా, చివర్లో స్మరణ్ 60 పరుగులతో స్కోరు పెంచడంలో సహకరించాడు. 38వ ఓవర్‌లో సింగిల్‌తో సెంచరీ పూర్తి చేసిన పడిక్కల్ జట్టును ముందుకు తీసుకెళ్లగా.. ఆ తర్వాత స్మరణ్, అభినవ్ మనోహర్ రాణించడంతో కర్ణాటక జట్టు 50 ఓవర్లలో 332/7 అనే భారీ స్కోర్ చేసింది. ఈ శతకం పడిక్కల్‌కు లిస్ట్-ఏ క్రికెట్‌లో 13వ సెంచరీగా నిలిచింది. ఈ సీజన్ ఆరంభంలో జార్ఖండ్‌పై 147, కేరళపై 124 పరుగులతో అదరగొట్టిన పడిక్కల్.. తమిళనాడు మ్యాచ్‌లో విఫలమైనప్పటికీ పుదుచ్చేరిపై 113 పరుగులతో గట్టి కౌంటర్ ఇచ్చాడు. ఇప్పుడు త్రిపురపై మరో సెంచరీతో తన సూపర్ ఫామ్‌ను నిరూపించాడు. త్రిపురపై 120 బంతులు ఆడిన దేవదత్ పడిక్కల్ 8 ఫోర్లు, 3 సిక్సర్లతో 108 పరుగులు చేశాడు. ఐదు ఇన్నింగ్స్‌ల్లో నాలుగు శతకాలతో పడిక్కల్ ప్రస్తుతం టోర్నీలో టాప్ రన్ స్కోరర్‌గా కొనసాగుతున్నాడు. ఇప్పటికే 500కి పైగా పరుగులు, 100కి మించిన సగటు, స్ట్రయిక్ రేట్‌తో పాటు 45 బౌండరీలు బాదాడు. త్వరలో న్యూజిలాండ్‌తో జరిగే మూడు మ్యాచ్‌ల వన్డేల సిరీస్‌కు భారత జట్టును బీసీసీఐ ప్రకటించనుండగా పడిక్కల్ పేరు గట్టిగా వినిపిస్తోంది.

# శ్రేయాస్ అయ్యర్ రీ ఎంట్రీ, నితీష్‌కుమార్ రెడ్డికి మళ్లీ ఛాన్స్..



న్యూజిలాండ్‌తో వన్డే సిరీస్‌కు టీమిండియా స్క్వాడ్ వచ్చేసింది. దేశవాళీ క్రికెట్‌లో అదరగొట్టినా కొందరికి మొండిచేయే మిగిలింది. రుతురాజ్ గైక్వాడ్‌కు మరోసారి నిరాశే. హార్దిక్, బుమ్రాలకు రెస్ట్. పంత్‌ను బ్యాకప్ కీపర్‌గా తీసుకున్నారు. శ్రేయాస్ అయ్యర్ వైస్ కెప్టెన్‌గా ఎంపికయ్యాడు. కొత్త మొహాలకు చోటు దక్కలేదు. వరుసగా విఫలమవుతున్నా నితీష్ కుమార్ రెడ్డికి సెలెక్టర్లు మరోసారి అవకాశం ఇచ్చారు. అవకాశం కోసం ఎదురుచూస్తున్న షమీకి మళ్లీ నిరాశే మిగిలింది. అసలు స్క్వాడ్ వివరాలు ఇవిగో! న్యూజిలాండ్‌తో జరగనున్న వన్డే సిరీస్‌కు టీమిండియా స్క్వాడ్‌ను బీసీసీఐ ప్రకటించింది. ఆఖరి నిమిషం వరకు ఏ ప్లేయర్‌కి ఛాన్స్ ఇస్తారో? ఎవరికి హ్యాండ్ ఇస్తారో అన్న ఉత్కంఠ అందరిలోనూ నెలకొంది. అయితే, దేశవాళీ క్రికెట్‌లో రాణించిన ప్లేయర్లకు మాత్రం మొండిచేయే మిగిలింది. సౌతాఫ్రికా సిరీస్‌లో సెంచరీ చేసిన రుతురాజ్ గైక్వాడ్‌కు మరోసారి నిరాశే ఎదురైంది. మొత్తం 15 మందితో కూడిన జట్టులో కొత్త మొహాలు ఎవ్వరికీ అవకాశం ఇవ్వలేదు. హార్దిక్ పాండ్యా, జస్ప్రీత్ బుమ్రాలకు రెస్ట్ ఇచ్చారు. రిషభ్ పంత్ విషయంలో ఆఖరి వరకు తర్జనభర్జన పడ్డ సెలెక్షన్ కమిటీ సంజు శాంసన్‌ని తీసుకుంటుందని అందరూ అనుకున్నారు. కానీ, వన్డే వరల్డ్ కప్‌ను దృష్టిలో ఉంచుకుని పంత్‌నే బ్యాకప్ వికెట్ కీపర్‌గా సెలెక్ట్ చేశారు. మెయిన్ వికెట్ కీపర్‌గా కేఎల్ రాహుల్ పేరునే బీసీసీఐ సెలెక్షన్ కమిటీ ప్రతిపాదించడంతో పంత్‌కి ప్లేయింగ్ 11లో చోటు దక్కడం కష్టమే అని చెప్పొచ్చు. ఆస్ట్రేలియాతో వన్డే సిరీస్‌లో గాయపడిన శ్రేయాస్ అయ్యర్ కోలుకున్నప్పటికీ బరువు తగ్గాడు అన్న కారణంతో పక్కనపెడతారు అనుకున్నారు కానీ.. అప్పటికి పూర్తి స్థాయి ఫిట్‌నెస్ సాధిస్తాడనే నమ్మకం ఉండటంతో అయ్యర్‌ను వైస్ కెప్టెన్‌గా ఎంపిక చేశారు. సౌతాఫ్రికా సిరీస్‌లో అయ్యర్ స్థానంలో జట్టులోకి వచ్చి సెంచరీ బాదిన రుతురాజ్ గైక్వాడ్ నిరాశే ఎదురైంది. ఇటీవల కాలంలో టీమిండియా వన్డే స్క్వాడ్‌లో ఆల్‌రౌండర్ కోటాలో చోటు సంపాదించుకుంటున్న నితీష్ కుమార్ రెడ్డికి బీసీసీఐ మరో అవకాశం ఇచ్చింది. టెస్టు, వన్డే స్క్వాడ్‌లో చోటు దక్కించుకుంటున్న నితీష్.. చెప్పుకోదగ్గ స్థాయిలో రాణించలేకపోయాడు. విజయ్ హజారే ట్రోఫీలో కూడా నితీష్ విఫలమయ్యాడు. న్యూజిలాండ్ సిరీస్‌లో రాణించకపోతే నితీష్‌కి అవకాశాలు సన్నగిల్లే ఛాన్స్ ఉంది. రోహిత్ శర్మ, విరాట్ కోహ్లితో టాప్ ఆర్డర్ బలంగా ఉండటం ఓపెనర్‌గా గిల్, మిడిలార్డర్‌లో అయ్యర్, కేఎల్ రాహుల్ రాణిస్తుండటంతో దేవదత్ పడిక్కల్, రుతురాజ్ గైక్వాడ్ లాంటి ఆటగాళ్లకు అవకాశాలు దక్కలేదు. దేశవాళీ ట్రోఫీల్లో సక్సెస్ అయిన మొహమ్మద్ షమీకి ఛాన్స్ ఇస్తారనుకున్నా మళ్లీ మొండిచేయే మిగిలింది. సిరాజ్, హర్షిత్ రాణా, ప్రసిద్ధ్ కృష్ణ, అర్ష్‌దీప్ సింగ్‌కి ప్లేస్ దక్కింది. జనవరి 11 నుంచి 18వ తేదీ వరకు భారత్ - న్యూజిలాండ్ మధ్య మూడు వన్డేల సిరీస్ జరగనుంది.

# అతి త్వరలో డే అండ్ నైట్ టెస్టు మ్యాచ్‌లు..




శ్రీలంక క్రికెట్ చరిత్రలో కొత్త అధ్యాయం మొదలయ్యేలా ఉంది! కొలంబోలోని సిన్హలీస్ స్పోర్ట్స్ క్లబ్ (ఎస్ఎస్‌సీ) గ్రౌండ్‌లో డే అండ్ నైట్ టెస్టులు నిర్వహించేందుకు శ్రీలంక క్రికెట్ ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. ఫ్లడ్‌లైట్ల ఏర్పాటుతో, భవిష్యత్తులో భారత్‌తో పింక్ బాల్ టెస్టు ఆడే అవకాశాలు మెరుగుపడ్డాయి. ఇది శ్రీలంక క్రికెట్‌కు కొత్త ఊపునిస్తుందని భావిస్తున్నారు. ఐసీసీ టీ 20 వరల్డ్ కప్ కోసం ఇప్పటికే ఎస్ఎస్‌సీ గ్రౌండ్‌లో ఫ్లడ్ లైట్స్ ఏర్పాటు చేస్తున్నారు. శ్రీలంక క్రికెట్ చరిత్రలో కొత్త అధ్యాయం మొదలయ్యే సూచనలు కనిపిస్తున్నాయి. కొలంబోలోని చారిత్రక సిన్హలీస్ స్పోర్ట్స్ క్లబ్ (ఎస్ఎస్‌సీ) గ్రౌండ్‌లో డే అండ్ నైట్ టెస్టు మ్యాచ్‌లు నిర్వహించేందుకు శ్రీలంక క్రికెట్ ప్రణాళికలు రూపొందిస్తోంది. ఈ నేపథ్యంలో, భవిష్యత్‌లో భారత్ శ్రీలంక పర్యటనకు వచ్చినప్పుడు పింక్ బాల్ డే అండ్ నైట్ టెస్టు ఆడే అవకాశాలు ఉన్నాయని కథనాలు వెలువడుతున్నాయి. ఎస్ఎస్‌సీ గ్రౌండ్‌లో ఫ్లడ్‌లైట్ల ఏర్పాటు పనులు పూర్తయ్యాయని, ఇది కేవలం రాబోయే టీ20 వరల్డ్ కప్ అవసరాలకే పరిమితం కాదని శ్రీలంక క్రికెట్ తెలిపింది. టెలికాం ఆసియా స్పోర్ట్ కథనం ప్రకారం ఈ ఫ్లడ్‌లైట్ ప్రాజెక్ట్‌కు శ్రీలంక క్రికెట్ రూ. 1,800 కోట్లను వెచ్చించింది. రాబోయే టీ20 వరల్డ్ కప్‌లో ఎస్ఎస్‌సీ గ్రౌండ్‌లో మొత్తం ఐదు మ్యాచ్‌లు జరగనున్నాయి. ఈ టోర్నీకి పల్లెకెలె ఇంటర్నేషనల్ స్టేడియం, ఆర్. ప్రేమదాస స్టేడియం ఇతర వేదికలుగా ఉండనున్నాయి. శ్రీలంక క్రికెట్ సభ్యులు మాట్లాడుతూ ఎస్ఎస్‌సీలో భవిష్యత్‌లో డేఉనైట్ టెస్టులు నిర్వహించడమే తమ దీర్ఘకాల లక్ష్యమని చెప్పారు. ప్రపంచవ్యాప్తంగా పింక్ బాల్ టెస్టులు ప్రాచుర్యం పొందుతున్నప్పటికీ, శ్రీలంక ఇప్పటివరకు స్వదేశంలో ఒక్క డేఉనైట్ టెస్టును కూడా నిర్వహించలేదు. అందుకే దేశ తొలి డేఉనైట్ టెస్టు మ్యాచ్‌కు ఎస్ఎస్‌సీ వేదికగా మారే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని నివేదిక పేర్కొంది. ఈ ఒప్పందం ప్రకారం, ఎస్ఎస్‌సీ గ్రౌండ్‌ను సంవత్సరంలో కొన్ని రోజులు శ్రీలంక క్రికెట్‌కు లీజుకు ఇవ్వనున్నారు. శిక్షణ శిబిరాలు, మ్యాచ్‌ల నిర్వహణ కోసం ఈ గ్రౌండ్‌ను వినియోగించనుంది. ఫ్లడ్‌లైట్లతో పాటు, మొదటి దశ అభివృద్ధిలో డ్రెస్సింగ్ రూమ్‌ల ఆధునీకరణ, కొత్త వీఐపీ గ్యాలరీ ఏర్పాటు కూడా పూర్తయ్యాయి. వరల్డ్ కప్ తర్వాత ప్రారంభమయ్యే రెండో దశలో, స్టేడియం సామర్థ్యాన్ని పెంచడంపై దృష్టి పెట్టనున్నారు. 30,000 మంది ప్రేక్షకులు కూర్చునేలా గ్రౌండ్‌ను అభివృద్ధి చేయాలని శ్రీలంక క్రికెట్ భావిస్తోంది. ఇది భవిష్యత్‌లో మహిళల, అండర్-19 టోర్నీలతో సహా అంతర్జాతీయ ఐసీసీ ఈవెంట్ల బిడ్డింగ్‌లో శ్రీలంకకు బలాన్ని చేకూరుస్తుందని బోర్డు అభిప్రాయపడుతోంది. 125 ఏళ్ల చరిత్ర కలిగిన ఎస్ఎస్‌సీ గ్రౌండ్, శ్రీలంక క్రికెట్‌కు ఎన్నో చిరస్మరణీయ క్షణాలకు వేదికగా నిలిచింది. 1996 వరల్డ్ కప్ మ్యాచ్‌లకు ఆతిథ్యం ఇచ్చిన ఈ మైదానం, 2006లో దక్షిణాఫ్రికాతో జరిగిన టెస్టులో కుమార్ సంగక్కరఉమహేళ జయవర్ధనే జంట నెలకొల్పిన 624 పరుగుల ప్రపంచ రికార్డు భాగస్వామ్యానికి కూడా సాక్ష్యంగా నిలిచింది. ఎస్ఎస్‌సీతో పాటు, దానికి ఎదురుగా ఉన్న కొలంబో క్రికెట్ క్లబ్ గ్రౌండ్, పి. సారా ఓవల్ స్టేడియంలలో కూడా అభివృద్ధి పనులు జరుగుతున్నట్లు నివేదిక తెలిపింది. ఇదిలా ఉండగా, జాఫ్నాలో కొత్త అంతర్జాతీయ స్థాయి క్రికెట్ స్టేడియం నిర్మాణంపై కూడా శ్రీలంక క్రికెట్ దృష్టి సారించింది.

# మెక్‌కల్లమ్ తొలగింపుపై ఊహాగానాలు..



యాషెస్ సిరీస్‌లో ఇంగ్లండ్ వైఫల్యం నేపథ్యంలో కెప్టెన్ బెన్ స్టోక్స్, కోచ్ బ్రెండన్ మెక్‌కల్లమ్‌పై ఒత్తిడి పెరిగింది. అయితే, స్టోక్స్ మెక్‌కల్లమ్‌కు పూర్తి మద్దతు తెలిపారు. బాజ్‌బాల్ వ్యూహంపై ప్రశ్నలు తలెత్తుతున్నా, జట్టు ఎదుగుదలపై దృష్టి సారించి దీర్ఘకాలిక ప్రణాళికతో ముందుకు వెళ్తామని స్టోక్స్ స్పష్టం చేశారు. గత ఏడాది ఫలితాల్లో స్థిరత్వం లేదని అంగీకరిస్తూ, ఆత్మపరిశీలనకు ఇది సరైన సమయమని పేర్కొన్నాడు. మొత్తానికి కోచ్ మెక్‌కల్లమ్‌ను స్టోక్స్ వెనకేసుకురావడం ఆసక్తికరంగా మారింది. యాషెస్ సిరీస్‌లో ఇంగ్లండ్ ఎదుర్కొన్న నిరాశాజనక ఫలితాలు జట్టు మేనేజ్‌మెంట్‌పై తీవ్రమైన ఒత్తిడిని తీసుకొచ్చాయి. కెప్టెన్ బెన్ స్టోక్స్ , హెడ్ కోచ్ బ్రెండన్ మెక్‌కల్లమ్ జోడీపై ప్రశ్నలు వెల్లువెత్తుతున్న వేళ, స్టోక్స్ మాత్రం తన కోచ్‌కు గట్టిగా అండగా నిలిచాడు. బాజ్‌బాల్‌గా ప్రసిద్ధి చెందిన దూకుడైన ఆటతీరు, పెద్ద వేదికపై మరోసారి పరిమితులను బయటపెట్టడంతో ఇంగ్లండ్ క్రికెట్ బోర్డు (ఈసీబీ) సమీక్ష ఆలోచనలో ఉన్నట్లు కథనాలు వస్తున్నాయి. ఆస్ట్రేలియాతో జరిగిన తొలి మూడు టెస్టుల్లో ఇంగ్లండ్ ఓడిపోయి సిరీస్ కోల్పోయింది. దూకుడైన జట్టు ఎంపికలు, వ్యూహాత్మక నిర్ణయాలు ఫలితాలను ఇవ్వకపోవడంతో వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ పాయింట్లు కూడా చేజారిపోయాయి. ఈ నేపథ్యంలో మెకల్లమ్ భవితవ్యంపై చర్చ మొదలైనా, ఐదో టెస్ట్ ముందు స్టోక్స్ స్పష్టమైన ప్రకటన చేశాడు. "బ్రెండన్‌తో కలిసి పని చేయడం నాకు చాలా ఇష్టం. ఇప్పుడున్న స్థితి నుంచి ఈ జట్టును మరింత ఉన్నత స్థాయికి తీసుకెళ్లేందుకు అతనికన్నా సరైన వ్యక్తి మరెవ్వరూ లేరు," అని స్టోక్స్ వ్యాఖ్యానించాడు. తమ భాగస్వామ్యం దీర్ఘకాలిక దృష్టితో ముందుకు సాగుతుందని, ఫలితాలకే పరిమితం కాకుండా జట్టు ఎదుగుదలపై దృష్టి పెట్టామని స్పష్టం చేశాడు. కెప్టెన్, కోచ్‌గా తాము తెరవెనుక చాలా సమయం వెచ్చించి జట్టును ఈ స్థాయికి తీసుకొచ్చామని స్టోక్స్ తెలిపాడు. సిరీస్‌ల మధ్య లభించే విరామ సమయంలో ఏ అంశాల్లో మెరుగుదల అవసరమో చర్చించుకుంటూ ముందుకెళ్తామని చెప్పారు. "మేము ఎప్పుడూ ఒకే స్థాయిలో నిలిచిపోవాలని అనుకోం. జట్టును, ఆటగాళ్లను మరింత ముందుకు నెట్టడం మా లక్ష్యం" అని పేర్కొన్నాడు. మెల్‌బోర్న్ టెస్టులో ఇంగ్లండ్ సాధించిన విజయం ప్రత్యేకంగా నిలిచింది. ఇది 2011 తర్వాత ఆస్ట్రేలియాలో వచ్చిన తొలి టెస్ట్ విజయం కావడం గమనార్హం. మెకల్లమ్ కోచ్‌గా బాధ్యతలు స్వీకరించిన తర్వాత ఇంగ్లండ్ 45 టెస్టులు ఆడి 25 గెలిచింది, 17 ఓడిపోయింది. అయితే, ఇటీవల కాలంలో ఫలితాల్లో స్థిరత్వం తగ్గిందని స్టోక్స్ స్వయంగా అంగీకరించాడు. "గత ఏడాది ఫలితాలు, నిలకడ మా అంచనాలకు తగ్గట్టు లేవు. ఇది ఆత్మపరిశీలనకు సరైన సమయం. ఈ దీర్ఘ విరామాన్ని ఉపయోగించుకుని మళ్లీ సరైన దిశలో ప్రయాణించాలి," అని స్టోక్స్ చెప్పాడు.

# 'నువ్వేమైనా రోహిత్, కోహ్లీవా..



ఆస్ట్రేలియాతో జరిగిన టీ20 సిరీస్‌లో టీమిండియా విజయం సాధించడంలో కీలక పాత్ర పోషించాడు ఇండియన్ ఆల్‌రౌండర్ వాషింగ్టన్ సుందర్. తాజాగా ఈ ఆటగాడు చిక్కుల్లో పడ్డాడు. ప్రాక్టీస్‌కు బ్రేక్ ఇచ్చి విశ్రాంతి తీసుకుంటున్న సమయంలో.. ఓ హోటల్ వద్ద సెల్ఫీల కోసం అభిమానులు సుందర్‌ను చుట్టుముట్టారు. ఈ క్రమంలో వారిని పట్టించుకోకుండా చిరాకు పడ్డాడు సుందర్. దీనికి సంబంధించిన వీడియో వైరల్ అయింది. దీంతో క్రికెట్ అభిమానులు వాషింగ్టన్ సుందర్‌పై మండిపడుతున్నారు. నువ్వేమైనా విరాట్ కోహ్లి, రోహిత్ శర్మ అనుకుంటున్నావా అంటూ ప్రశ్నిస్తున్నారు. ఇటీవల ఆస్ట్రేలియాతో జరిగిన టీ20 సిరీస్ విజయంలో టీమిండియా స్టార్ ఆల్‌రౌండర్ వాషింగ్టన్ సుందర్ కీలక పాత్ర పోషించాడు. దీంతో అతడిని త్వరలో జరిగే న్యూజిలాండ్ సిరీస్‌తో పాటు వచ్చే నెలలో జరగబోయే ఐసీసీ పురుషుల టీ20 ప్రపంచ కప్ 2026కు కూడా ఎంపిక చేశారు. ఈ నేపథ్యంలో ప్రస్తుతం మైదానానికి దూరంగా ఉన్న వాషింగ్టన్ సుందర్.. విశ్రాంతి తీసుకుంటున్నాడు. అయితే అతడు ఓ హోటల్‌లో బస చేసిన సందర్భంగా జరిగిన సంఘటనతో చిక్కుల్లో పడ్డాడు. అతడిపై క్రికెట్ అభిమానులు ఫైర్ అవుతున్నారు. అంత యాట్టిట్యూడ్ ఎందుకు అని ప్రశ్నిస్తున్నారు. వాషింగ్టన్ సుందర్ యాట్టిట్యూడ్ క్రికెట్ ఫ్యాన్స్ గరం..ప్రాక్టీస్ నుంచి కాస్త బ్రేక్ తీసుకున్న వాషింగ్టన్ సుందర్.. ఓ హోటల్‌లో బస చేశాడు. సోషల్ మీడియాలో వైరల్ అయిన ఓ వీడియో ప్రకారం.. శుక్రవారం (2026 జనవరి 2) వాషింగ్టన్ సుందర్ ఒక హోటల్ నుండి బయటకు వస్తున్నట్లు కనిపించాడు. అయితే, ఆ క్రికెటర్‌ను చూడటానికి, సెల్ఫీ తీసుకోవడానికి ఒక్కసారి క్రికెట్ అభిమానులు అతడి వద్దకు వచ్చారు. అయితే సెల్ఫీల కోసం అభిమానులు తరుముతున్నా.. ఏం జరగనట్లు ప్రవర్తించాడు. అంతేకాకుండా వాషింగ్టన్ సుందర్ చికాకుపడినట్లు స్పష్టంగా కనిపిస్తోంది. తన చుట్టూ ఆసక్తిగా ఉన్న అభిమానుల నుంచి తప్పించుకోవడానికి ప్రయత్నిస్తూ.. సెల్ఫీలు ఇవ్వడానికి నిరాకరించాడు. దీంతో చాలా మంది నెటిజన్లు సోషల్ మీడియాలో వాషింగ్టన్ సుందర్ వైఖరిని ప్రశ్నించారు. కొందరు అయితే, వాషింగ్టన్ సుందర్.. విరాట్ కోహ్లి, రోహిత్ శర్మ, హార్దిక్ పాండ్య వంటి వారి కంటే తనను తాను గొప్ప వ్యక్తిగా భావిస్తున్నాడా అని ఫైర్ అయ్యారు. మరో యూజర్ స్పందిస్తూ.. టూ మచ్ యాట్టిట్యూట్ అని కామెంట్ పెట్టాడు. గౌతమ్ గంభీర్ స్టార్ కల్చర్‌ను దూరం పెట్టాలని చెప్పినందుకే.. సుందర్ అలా ప్రవర్తించి ఉంటాడని ఫన్నీగా కామెంట్ పెట్టాడు మరో యూజర్. కాగా, ఈ సంఘటన మరో చర్చకు దారితీసింది. లీజర్ టైమ్ ఎంజాయ్ చేస్తున్న ఆటగాళ్లకు కూడా వ్యక్తిగత గోప్యత హక్కు ఉంటుందని పలువురు వాదిస్తున్నారు.




# ఓటీటీలోకి వచ్చేస్తోన్న 'అఖండ 2'...



నందమూరి బాలకృష్ణ, బోయపాటి శ్రీను కాంబినేషన్లో తెరకెక్కిన 'అఖండ 2 తాండవం' చిత్రం థియేటర్లో మిక్స్‌డ్ టాక్‌ని సొంతం చేసుకున్న సంగతి తెలిసిందే. థియేట్రికల్ రన్ పూర్తి చేసుకున్న ఈ చిత్రం ఓటీటీ స్ట్రీమింగ్‌కి సిద్ధమవుతోంది. తాజా సమాచారం ప్రకారం ఈ మూవీ జనవరి 9న ఓటీటీలో స్ట్రీమింగ్ కానున్నట్లు తెలుస్తోంది. థియేటర్లలో అంతగా మెప్పించని ఈ చిత్రం ఓటీటీ ప్రేక్షకుల్ని ఎలా మెప్పిస్తుంది అన్నది ఆసక్తికరంగా మారింది. నటసింహం నందమూరి బాలకృష్ణ హీరోగా, బోయపాటి శ్రీను దర్శకత్వంలో రూపొందిన భారీ సీక్వెల్ మూవీ ' అఖండ 2 తాండవం' గతేడాది డిసెంబర్లో ప్రేక్షకుల ముందుకు వచ్చింది. నాలుగేళ్ల క్రితం విడుదలైన 'అఖండ'కు కొనసాగింపుగా తెరకెక్కిన ఈ చిత్రంపై మొదటి నుంచే భారీ అంచనాలు ఏర్పడ్డాయి. బాలయ్య కెరీర్‌లోనే అత్యధిక బడ్జెట్‌తో రూపొందిన ఈ సినిమాలో సంయుక్త మీనన్, పూర్ణ, హర్షాలి కీలక పాత్రలు పోషించగా, ఆది పినిశెట్టి విలన్‌గా నటించారు. 14 రీల్స్ ప్లస్, పతాక బ్యానర్లపై రామ్ ఆచంట, గోపీ ఆచంట ఈ చిత్రాన్ని నిర్మించారు. డిసెంబర్ 5న విడుదల కావాల్సిన ఈ సినిమా ఫైనాన్స్ సమస్యల కారణంగా డిసెంబర్ 12కి వాయిదా పడింది. ఈ ఆలస్యం సినిమాపై నెగటివ్ ప్రభావాన్ని చూపిందనే అభిప్రాయం వినిపించింది. ఎట్టకేలకు థియేటర్లలోకి వచ్చిన 'అఖండ 2'కు ఆడియెన్స్ నుంచి మిశ్రమ స్పందన లభించింది. భారీ అంచనాలతో థియేటర్లకు వచ్చిన ప్రేక్షకుల్లో చాలా మంది నిరాశకు గురయ్యారు. బాలయ్య అభిమానులే ఆశించిన స్థాయిలో సినిమా లేదని పెదవి విరిచిన సందర్భాలు కనిపించాయి. ముఖ్యంగా పార్ట్ 1తో పోలిస్తే కథ, టేకింగ్, ఎమోషనల్ హై పాయింట్స్ ఆశించినంతగా వర్క్ అవ్వలేదన్న విమర్శలు వచ్చాయి. దర్శకుడు బోయపాటి శ్రీను ఈ సినిమాను పాన్ ఇండియా స్థాయిలో విడుదల చేయడంతో భారీ ఆశలు పెట్టుకున్నారు. శివతత్వం, సనాతన ధర్మం నేపథ్యంగా కథ సాగడంతో నార్త్ ఇండియా ప్రేక్షకులను బాగా ఆకట్టుకుంటుందని భావించారు. కానీ బాక్సాఫీస్ వద్ద మాత్రం ఆ అంచనాలు నెరవేరలేదు. ఇప్పుడు ఈ సినిమాకు సంబంధించి ఓటీటీ పరంగా క్రేజీ అప్డేట్ వినిపిస్తోంది. థియేట్రికల్ రన్ దాదాపు ముగింపు దశకు చేరుకోవడంతో 'అఖండ 2' ఓటీటీ రిలీజ్‌కు సిద్ధమవుతోందట. ఈ సినిమా డిజిటల్ హక్కులను ప్రముఖ స్ట్రీమింగ్ ప్లాట్‌ఫామ్ నెట్‌ఫ్లిక్స్ సొంతం చేసుకున్న సంగతి తెలిసిందే. లేటెస్ట్ బజ్ ప్రకారం జనవరి 9వ తేదీ నుంచి ఈ మూవీని నెట్‌ఫ్లిక్స్‌లో స్ట్రీమింగ్ చేయనున్నారని సమాచారం. దీనిపై త్వరలోనే అధికారిక ప్రకటన రానుందని టాక్ నడుస్తోంది. పాన్ ఇండియా భాషల్లో ఓటీటీలో రిలీజ్ చేయనున్న నేపథ్యంలో థియేటర్లలో మిస్ అయిన ఆడియెన్స్ ఇప్పుడు డిజిటల్ ప్లాట్‌ఫామ్‌లో సినిమాను ఎలా ఆదరిస్తారా అనే ఆసక్తి నెలకొంది. కలెక్షన్ల విషయానికి వస్తే, 'అఖండ 2' థియేటర్లలో ఆశించిన స్థాయిలో సత్తా చాటలేకపోయింది. విడుదలై 22 రోజులు పూర్తయ్యే సరికి ప్రపంచ వ్యాప్తంగా ఈ సినిమా సుమారు రూ.121 కోట్ల గ్రాస్ వసూళ్లు రాబట్టింది. తెలుగు రాష్ట్రాల్లో రూ.95 కోట్లు, ఇతర రాష్ట్రాల్లో సుమారు రూ.7 కోట్లు, ఓవర్సీస్‌లో దాదాపు రూ.5 కోట్లు వసూలు చేసింది. మొత్తంగా చూస్తే దాదాపు రూ.70 కోట్ల షేర్ మాత్రమే వచ్చింది. ఈ సినిమాకు రిలీజ్‌కు ముందు థియేట్రికల్ బిజినెస్ రూ.103ఉ104 కోట్లుగా ఉండటంతో, బ్రేక్ ఈవెన్ కావాలంటే ఇంకా రూ.30 కోట్లకు పైగా షేర్ అవసరం ఉంది. ప్రస్తుతం రోజువారీ కలెక్షన్లు చాలా తక్కువగా ఉండటంతో థియేట్రికల్ రన్‌లో బ్రేక్ ఈవెన్ సాధించడం కష్టమేనని ట్రేడ్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. ఇక ఓటీటీ రిలీజ్ తర్వాత అయినా 'అఖండ 2'కు కొత్త రీచ్ వస్తుందేమో చూడాలి.

# డబుల్ హ్యాపీనెస్..

టాలీవుడ్ యంగ్ హీరో ఆది సాయికుమార్ అభిమానులకు శుభవార్త చెప్పారు. ఆయన, సతీమణి అరుణ మరోసారి తల్లిదండ్రులుగా మారారు. ఈ దంపతులకు పండంటి మగ బిడ్డ జన్మించాడు. ఈ విషయాన్ని ఆది సోషల్ మీడియా ద్వారా తెలియజేయడంతో శుభాకాంక్షలు వెల్లువెత్తాయి. ఇప్పటికే ఒక కుమార్తె ఉన్న వీరి కుటుంబంలో 13 సంవత్సరాల తర్వాత మరో వారసుడు రావడం విశేషం. ఇదే సమయంలో క్రిస్మస్ కానుకగా విడుదలైన శంబాల మంచి టాక్‌తో రన్ అవుతోంది. టాలీవుడ్‌లో యంగ్ హీరోగా తనకంటూ ప్రత్యేకమైన గుర్తింపును సంపాదించుకున్న ఆది సాయికుమార్ కెరీర్ ప్రస్తుతం మంచి ఊపులో కొనసాగుతోంది. కథల ఎంపికలో వైవిధ్యాన్ని చూపుతూ, యాక్షన్, థ్రిల్లర్, ఎమోషనల్ కథలతో ప్రేక్షకులను అలరిస్తున్న ఆదో ఇటీవల క్రిస్మస్ కానుకగా ప్రేక్షకుల ముందుకు వచ్చిన ' శంబాల ' సినిమాతో మరోసారి తన మార్క్‌ను చాటుకున్నాడు. ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద మంచి టాక్‌ను సొంతం చేసుకోవడంతో పాటు, కలెక్షన్ల పరంగానూ సంతృప్తికరమైన ఫలితాలను అందుకుంటోంది. 'శంబాల' విజయం ఆది కెరీర్‌కు కొత్త ఉత్సాహాన్ని ఇచ్చిందనే చెప్పాలి.



# బ్లాక్ డ్రెస్‌లో నిధి.. వైట్ ఫ్రాక్‌లో రిద్ధి..



ప్రభాస్ హీరోగా నటిస్తున్న 'ది రాజాసాబ్' చిత్రం గురించి మీరు అందించిన సమాచారాన్ని మరింత విస్తరించి, సినిమాపై ఉన్న అంచనాలను, తాజా విశేషాలను జోడిస్తూ సిద్ధం చేసిన కథనం ఇది:పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ హీరోగా, టాలెంటెడ్ డైరెక్టర్ మారుతి దర్శకత్వంలో రూపుదిద్దుకుంటున్న భారీ బడ్జెట్ చిత్రం 'ది రాజాసాబ్'. హారర్ కామెడీ జోనర్‌లో వస్తున్న ఈ సినిమా సంక్రాంతి కానుకగా జనవరి 9న థియేటర్లలోకి రానుంది. ఈ సినిమా అనౌన్స్ చేసినప్పటి నుంచే ప్రేక్షకుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి, ముఖ్యంగా ప్రభాస్ వింటేజ్ లుక్‌లో కనిపిస్తుండటం అభిమానులకు కనువిందుగా మారింది. ఈ చిత్రంలో నిధి అగర్వాల్, మాళవిక మోహనన్, రిద్ధి కుమార్ ముగ్గురు భామలు కథానాయికలుగా నటిస్తూ అందచందాలతో సినిమాపై హైప్‌ను పెంచేస్తున్నారు.ప్రస్తుతం చిత్ర యూనిట్ ప్రమోషన్స్ విషయంలో దూకుడు పెంచింది. ఈ ముగ్గురు హీరోయిన్లు వరుసగా ఇంటర్వ్యూలు ఇస్తూ, షూటింగ్ సమయంలో ప్రభాస్‌తో తమకు ఉన్న అనుభవాలను పంచుకుంటున్నారు. ప్రభాస్ సెట్స్‌లో ఇచ్చే 'బాహుబలి' రేంజ్ ఆతిథ్యం గురించి, ఆయన సింప్లిసిటీ గురించి వారు గొప్పగా చెబుతున్నారు. మరోవైపు సోషల్ మీడియాలో కూడా ఈ భామల సందడి మామూలుగా లేదు. తమ గ్లామరస్ ఫోటోలను ఎప్పటికప్పుడు షేర్ చేస్తూ నెటిజన్లను ఆకట్టుకుంటున్నారు.ముఖ్యంగా లేటెస్టుగా నిధి అగర్వాల్ పోస్ట్ చేసిన స్టైలిష్ ఫోటోలు, రిద్ధి కుమార్ షేర్ చేసిన క్యూట్ పిక్స్ ఇన్స్టాగ్రామ్‌లో వైరల్ అవుతున్నాయి. ఈ ఫోటోలను చూసిన నెటిజన్లు "రాజాసాబ్ రాణులు సిద్ధమయ్యారు" అంటూ కామెంట్స్ చేస్తున్నారు. మాళవిక మోహనన్ సైతం తనదైన శైలిలో ఫోటో షూట్లతో సినిమాపై క్యూరియాసిటీని పెంచుతోంది. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై టీజీ విశ్వప్రసాద్ నిర్మిస్తున్న ఈ చిత్రానికి ఎస్.ఎస్. థమన్ సంగీతం అందిస్తున్నారు.ఇప్పటికే విడుదలైన సాంగ్స్, గ్లింప్స్ సినిమాపై పాజిటివ్ వైబ్స్‌ను క్రియేట్ చేశాయి. సంక్రాంతి రేసులో 'ది రాజాసాబ్' బాక్సాఫీస్ వద్ద ఎలాంటి సంచలనాలు సృష్టిస్తుందో చూడాలి. ప్రభాస్ కామెడీ టైమింగ్, ముగ్గురు హీరోయిన్ల గ్లామర్, మారుతి మార్కు టేకింగ్ వెరసి ఈ చిత్రం ఒక కంప్లీట్ ఎంటర్‌టైనర్‌గా నిలుస్తుందని ఇండస్ట్రీ వర్గాలు భావిస్తున్నాయి.




# 'ది రాజా సాబ్' రెమ్యునరేషన్స్ లిస్ట్..



పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ నటిస్తున్న 'ది రాజా సాబ్' జనవరి 9న సంక్రాంతి కానుకగా విడుదల కానుంది. ఇప్పటికే యు/ఏ సర్టిఫికెట్ పొందిన ఈ సినిమా రన్‌టైమ్ 183 నిమిషాలుగా ఉండనుందని సమాచారం. తాజాగా నటీనటుల రెమ్యూనరేషన్ వివరాలు వైరల్ అవుతున్నాయి. ప్రభాస్ ఈ సినిమాకు రూ.100 కోట్లు తీసుకున్నారని టాక్. దర్శకుడు మారుతికి రూ.18 కోట్లు, సంజయ్ దత్‌కు రూ.5ఉ6 కోట్లు అందినట్లు సమాచారం. హీరోయిన్లలో మాళవిక మోహనన్‌కు రూ.2 కోట్లు, నిధి అగర్వాల్‌కు రూ.1.2ఉ1.5 కోట్లు, రిద్ధి కుమార్‌కు రూ.3 కోట్లు పారితోషికం అందిందని ప్రచారం జరుగుతోంది. పాన్ ఇండియా స్టార్ హీరో ప్రభాస్ నటిస్తున్న తాజా చిత్రం ' ది రాజా సాబ్ 'పై అంచనాలు రోజురోజుకు పెరుగుతున్నాయి. భారీ యాక్షన్, పీరియాడిక్ సినిమాల తర్వాత ప్రభాస్‌ను పూర్తిగా ఎంటర్‌టైన్‌మెంట్ మోడ్‌లో చూపించనున్న సినిమా కావడంతో అభిమానుల్లో ప్రత్యేక ఉత్సాహం కనిపిస్తోంది. దర్శకుడు మారుతి దర్శకత్వంలో తెరకెక్కిన ఈ చిత్రం హారర్ కామెడీ నేపథ్యంలో రూపొందుతోంది. తాజాగా ఈ సినిమా సెన్సార్ ప్రక్రియను పూర్తి చేసుకుని యు/ఏ సర్టిఫికెట్ పొందింది. కుటుంబ ప్రేక్షకులను దృష్టిలో పెట్టుకుని తెరకెక్కించిన ఈ చిత్రానికి ఈ సర్టిఫికెట్ రావడం మేకర్స్‌కు కలిసి వచ్చే అంశంగా భావిస్తున్నారు. అంతేకాదు, సినిమా రన్‌టైమ్ దాదాపు 183 నిమిషాలుగా ఉండనుందని సమాచారం. అంటే మూడు గంటల పాటు పూర్తి స్థాయి వినోదం అందించేందుకు 'ది రాజా సాబ్' సిద్ధంగా ఉందన్నమాట. సంక్రాంతి కానుకగా జనవరి 9న పాన్ ఇండియా స్థాయిలో విడుదల కానున్న ఈ చిత్రంపై భారీ బజ్ నెలకొంది. ఇక సినిమా విడుదల తేదీ దగ్గరపడుతున్న నేపథ్యంలో నటీనటుల రెమ్యూనరేషన్ వివరాలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ముందుగా హీరో ప్రభాస్ విషయానికి వస్తే పాన్ ఇండియా స్టార్‌గా ప్రస్తుతం ఒక్కో సినిమాకు రూ.150 కోట్ల వరకు పారితోషికం తీసుకునే స్థాయిలో ఉన్నప్పటికీ, 'ది రాజా సాబ్' కోసం ఆయన రూ.100 కోట్ల రెమ్యూనరేషన్‌కే పరిమితమయ్యారని టాక్ వినిపిస్తోంది. కథ, దర్శకుడు, సినిమా జోనర్ నచ్చడంతో ప్రభాస్ పారితోషికంలో తగ్గించుకోవడానికి ఒప్పుకున్నారని సినీ వర్గాలు చెబుతున్నాయి. అలాగే ఈ సినిమాకు దర్శకత్వం వహించిన మారుతికి దాదాపు రూ.18 కోట్ల రెమ్యూనరేషన్ అందినట్లు సమాచారం. టాలీవుడ్‌లో కామెడీ, ఫ్యామిలీ ఎంటర్‌టైనర్లకు ప్రత్యేక గుర్తింపు ఉన్న మారుతికి ఇది కెరీర్‌లోనే భారీ పారితోషికంగా చెప్పొచ్చు. ఇక ఈ సినిమాలో కీలక పాత్రలో కనిపించనున్న బాలీవుడ్ స్టార్ సంజయ్ దత్ రెమ్యూనరేషన్ కూడా ఆసక్తికరంగా మారింది. ప్రభాస్ తాతయ్య పాత్రలో నటిస్తున్న సంజయ్ దత్ ఈ సినిమాకు గాను రూ.5 నుంచి రూ.6 కోట్ల వరకు పారితోషికం అందుకున్నారని సమాచారం. అంతేకాదు, ఈ సినిమాలో హాస్యబ్రహ్మ బ్రహ్మానందం కూడా ఓ కీలక పాత్రలో కనిపించనుండగా, ఆయనకు దాదాపు రూ.80 లక్షల రెమ్యూనరేషన్ ఇచ్చినట్లు తెలుస్తోంది. మరోవైపు సీనియర్ నటుడు అనుపమ్ ఖేర్ ఈ సినిమా కోసం సుమారు రూ.1 కోటి పారితోషికం తీసుకున్నారని టాక్. ఇప్పుడు హీరోయిన్ల పారితోషికాల విషయానికి వస్తే ప్రభాస్ సరసన ఈ సినిమాలో ముగ్గురు హీరోయిన్లు నటిస్తున్నారు. వారిలో ఒకరైన మాళవిక మోహనన్ ప్రభాస్‌తో తొలిసారి స్క్రీన్ షేర్ చేసుకోగా, ఆమెకు ఈ సినిమాకు గాను దాదాపు రూ.2 కోట్ల రెమ్యూనరేషన్ అందినట్లు సమాచారం. మరో హీరోయిన్ నిధి అగర్వాల్ రూ.1.5 కోట్లు, రిద్ధి కుమార్ సుమారు రూ.3 కోట్ల రెమ్యూనరేషన్ అందుకున్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి. ముగ్గురు హీరోయిన్లతో నిధి అగర్వాల్‌కి ప్రేక్షకుల్లో ఎక్కువ క్రేజ్ ఉండగా.. అందరి కంటే ఆమె రెమ్యునరేషనే తక్కువ కావడం గమనార్హం. మొత్తంగా చూస్తే, 'ది రాజా సాబ్' సినిమా దాదాపు రూ.450 కోట్ల భారీ బడ్జెట్‌తో తెరకెక్కినట్లు సమాచారం. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై టీజీ విశ్వప్రసాద్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. భారీ బడ్జెట్, స్టార్ కాస్ట్, ఫుల్ ఎంటర్‌టైన్మెంట్ జానర్‌తో రూపొందుతున్న ఈ సినిమా సంక్రాంతి బాక్సాఫీస్‌ను షేక్ చేసే అవకాశాలు ఉన్నాయని ట్రేడ్ వర్గాలు అంచనా వేస్తున్నాయి.

# బట్టలు లేకుండా సోఫాపై కూర్చున్న టాలీవుడ్ హీరో..





దర్శకుడు క్రాంతి మాధవ్, నటుడు చైతన్య రావు కాంబినేషన్‌లో వస్తున్న సినిమా 'దిల్ దియా'. 'ఏ నేక్డ్ ట్రూత్' అనేది దీనికి ట్యాగ్ లైన్. తాజాగా ఈ సినిమా ఫస్ట్ లుక్ రిలీజ్ చేశారు. సందీప్ రెడ్డి వంగా లాంచ్ చేసిన ఈ పోస్టర్‌లో హీరో లేకుండా సోఫాలో కూర్చుని సీరియస్‌గా కనిపిస్తున్నారు. ప్రేమ, వైఫల్యం, ఆత్మగౌరవం వంటి అంశాలపై ఈ సినిమా ఫోకస్ చేస్తుందని తెలుస్తోంది. 2026 సమ్మర్‌లో ఈ చిత్రాన్ని విడుదల చేయనున్నారు. 'ఓనమాలు', 'మళ్లీ మళ్లీ ఇది రాని రోజు', 'వరల్డ్ ఫేమస్ లవర్' వంటి సినిమాలతో టాలీవుడ్‌లో తనకంటూ ప్రత్యేకమైన గుర్తింపు తెచ్చుకున్న దర్శకుడు కె.క్రాంతి మాధవ్. వైవిధ్యమైన పాత్రలతో వర్సటైల్ యాక్టర్ గా పేరు సంపాదించుకున్న నటుడు చైతన్యరావు మాదాడి. వీరిద్దరి కాంబినేషన్ లో 'దిల్ దియా' అనే సినిమా తెరకెక్కుతోంది. దీనికి 'ఏ నేక్డ్ ట్రూత్' అనేది ట్యాగ్ లైన్. ప్రస్తుతం షూటింగ్ జరుపుకుంటోన్న ఈ సినిమా టైటిల్, ఫస్ట్ లుక్‌ను తాజాగా ఆవిష్కరించారు.సెన్సేషనల్ డైరెక్టర్ సందీప్ రెడ్డి వంగా 'దిల్ దియా' ఫస్ట్ లుక్ రిలీజ్ చేసి చిత్ర యూనిట్‌కు బెస్ట్ విషెస్ అందజేశారు. పోస్టర్ చాలా ఆసక్తికరంగా, డీప్‌గా ఉందని పేర్కొన్నారు. ఫస్ట్ లుక్ పోస్టర్‌లో చైతన్య రావు బట్టలు లేకుండా సోఫాలో కూర్చున్నాడు. తను రగ్డ్ లుక్‌తో సీరియస్‌గా స్క్రీన్‌ను చూస్తున్నాడు. వెనుక నుంచి ప్రొజెక్టర్ లైటింగ్ కనిపిస్తోంది. తన చూపుల్లోని ఇంటెన్సిటీ తన పాత్రలోని సీరియస్‌నెస్‌ను ఈ పోస్టర్ తెలియజేస్తోంది. క్రాంతి మాధవ్ తన సినిమాల్లో ఎమోషన్స్ తో పాటు బలమైన కథలకు ఎక్కువ ప్రాధాన్యం ఇస్తుంటారు. ఆయన గత సినిమాలను గమనిస్తే.. ప్రేమ, మనసుల్లోని భావాలు, అంతర్గత సంఘర్షణలు పాత్రల రూపంలో స్పష్టంగా కనిపిస్తాయి. ఇప్పుడు 'దిల్ దియా – ఏ నేక్డ్ ట్రూత్' ఇప్పటివరకు చేసిన భావోద్వేగాత్మక సినిమాల ప్రయాణానికి కొనసాగింపులానే ఉంటుందని చిత్ర వర్గాలు చెబుతున్నాయి. భావోద్వేగాలు, వ్యక్తిగత సంబంధాల మధ్య వచ్చే సంఘర్షణలను చూపించే ట్రెండింగ్ డ్రామాగా ఉండబోతుందని అంటున్నారు.'దిల్ దియా ఉ ఏ నేక్డ్ ట్రూత్' సినిమా వైవిధ్యమైన కథతో తెరకెక్కుతోంది. నేటి ట్రెండ్‌కు తగినట్లు ప్రేమ, మోహం, వైఫల్యం, మనసుల మధ్య సాన్నిహిత్యం, ఆత్మ గౌరవం వంటి ఎలిమెంట్స్‌పై ఫోకస్ చేస్తూ, ఒక ఎమోషనల్ వరల్డ్‌తో ప్రేక్షకులను తీసుకెళ్తుందని చెబుతున్నారు. ఇప్పుడు చైతన్య రావు ఫస్ట్ లుక్ తోనే తన సినిమా ఎలా బోల్డ్ గా ఉంటుందనేది స్పష్టమవుతోంది.'దిల్ దియా' చిత్రంలో చైతన్య రావుతో పాటుగా ఇరా, సఖి, జెస్సీ ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారు. మణి చందన, ప్రమోదిని, వీర శంకర్ కీలక పాత్రల్లో కనిపించనున్నారు. శ్రియాస్ చిత్రాస్, ఎ పూర్ణ నాయుడు ప్రొడక్షన్ బ్యానర్స్‌పై పూర్ణ నాయుడు ఈ సినిమాను నిర్మిస్తున్నారు. పి.జి.విందా సినిమాటోగ్రాఫర్‌గా వ్యవహరిస్తున్న ఈ చిత్రానికి ఫణి కళ్యాణ్ సంగీతాన్ని సమకూరుస్తున్నారు. రా–షా (రవి–శశాంక్) ఎడిటర్‌గా, చిన్నా ప్రొడక్షన్ డిజైనర్‌గా వ్యవహరిస్తున్నారు. 2026 సమ్మర్లో ఈ చిత్రాన్ని థియేటర్లలోకి తీసుకురానున్నారు.

Owned by Katikala Vara Prasad,Printed at Sunday printing press 3_4297 Saraswati complex SVN colony. guntur.ap 522006. Published by Banka Indira . at D.no. 465 Le out no2. Dodleru Road. Ysr jagananna colony. Krosuru.Guntur AP. 522410. Editor. Katikala Vara Prasad.RNI APTEL/2015/62250. Ph:9849707349 email:kvp6858@gmail.com